జమీన్‌రైతు

సంపుటి : 71   సంచిక : 52   29.12.2000   శుక్రవారం   12 పేజీలు   విడిప్రతి : రూ.2.00లు

కరెంట్ నష్టాలు వట్టి దొంగ లెక్కలే!

[illegible]

పంచాయతీలను ప్రక్కకు నెట్టేశారు!

[illegible]

తరువాయి 12వ పేజీలో

ఎన్నికలంటేనే చలి జ్వరం వచ్చేస్తున్నది చంద్రబాబుకి!

[illegible]

మళ్లీ చార్జీలు పెంచడమంటే ప్రజలను నిలువు దోపిడీ చేయడమే; విద్యుత్ సంస్థను ఏదో బ్రహ్మ రాక్షసి పీల్చి పిప్పి చేస్తున్నట్లుంది!

[illegible]

తరువాయి 12వ పేజీలో

నకిలీ రశీదుల కుంభకోణంలో అసలు దొంగలు తెలుగుదొరలే!

కోవూరు మార్కెట్ కమిటీలో లక్షలు లక్షణంగా భోంచేశారు!

తీవ్రవాదంపై సమరం!

కాశ్మీర్‌లో ప్రశాంతతను నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేసేకొద్దీ, పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులు మరింతగా రెచ్చిపోతున్నారు. మితిమీరిన హింసతో ఆ సుందరలోయను అగ్ని గుండంవలె మారుస్తున్నారు.

దాదాపు ఇరవయ్యేళ్ళ నుంచి కాశ్మీర్ రాష్ట్రం తీవ్రవాదానికి కేంద్ర స్థానమై పోయింది. ఎంతో శక్తిమంతులనుకున్న, స్థానిక ప్రజల నుంచి పూర్తి సహకారం, సానుభూతి కల్గిన పంజాబ్ తీవ్రవాదులను అణచివేయగలిగారు కాని, కాశ్మీర్ విషయంలో మాత్రం మన ప్రభుత్వాలు, సైనిక బలగాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా దండగై పోతున్నాయి. అందుకు కారణం ఈ తీవ్రవాదులు బలవంతులు కావడం కాదు; వారికి పాకిస్తాన్ ప్రభుత్వం పరిహద్దుల ఆవల నుంచి పబ్లిక్‌గా అండదండలు అందిస్తుండడం వల్లనే వీరి ఆగడాలకు కళ్ళెం వేయడానికి వీలు కావడం లేదు. కాశ్మీర్‌లో అరాచకం సృష్టించే ప్రతి తీవ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయం పాకిస్తాన్‌లోనే నెలకొల్పుతున్నారు. వాటి నేతలకు పాక్ ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తున్నది. ఆఫ్ఘనిస్తాన్ నుంచి కిరాయి హంతకులను జీతాలపై నియమించుకొని సరిహద్దు దాటిస్తున్నా; అమాయక కాశ్మీర్ యువకులను మభ్యపెట్టి, మారణాయుధాల ప్రయోగంలో శిక్షణ ఇచ్చి పంపుతున్నా పాకిస్తాన్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పైపెచ్చు అందులో తప్పులేదని నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నది. లష్కర్-ఎ-తోయిబా; హిజ్‌బుల్ - ముజాహిద్దీన్ వంటి కసాయి సంస్థలకు ఆయుధాలు, నిధులు, శిక్షణ వసతి కల్పిస్తున్నారు.

ఒక దేశంలో అశాంతి ప్రేరేపించడానికి మరొక దేశం పబ్లిక్‌గా ప్రైవేటు కిరాయి సైన్యాన్ని తయారు చేయడం ప్రపంచంలో మరెక్కడా జరగని దుర్మార్గం. ఒక ప్రక్క శాంతి వచనాలు పల్కుతూనే, దౌత్య సంబంధాలు కొనసాగిస్తూనే మరొక ప్రక్క హింసను ప్రేరేపించడం మరీ ఎగతాళి ప్రాయం. అంతర్జాతీయ కట్టుబాట్లకు, ఒప్పందాలకు కట్టుబడిన భారత ప్రభుత్వం తమ దుశ్చర్యలను మౌనంగా సహించడం తప్ప, తెరగబడి తమకు బుద్ధి చెప్పే సాహసం చేయలేదనే నమ్మకంతో పాకిస్తాన్ పాలకులు ఈ దుర్మార్గాన్ని జరిపిస్తున్నారు.

మరే ఇతర దేశమూ ఇటువంటి దుర్నీతిని సహించను కాక సహించదు. ఎక్కడో ఆఫ్రికాలో తమ దౌత్య కార్యాలయాలలో జరిగిన ప్రేలుళ్లకు బిన్‌లాడెన్ కారకుడని అనుమానించి; అతడికి ఆశ్రయం కల్పించిన ఆఫ్ఘనిస్తాన్‌పై ఆగ్రహంతో బాంబుల వర్షం కురిపించింది అమెరికా! పాలస్తీనాపై చీటికి మాటికి గిల్లి కజ్జాలు పెట్టుకొని యుద్ధ విమానాలు పంపుతున్నది ఇజ్రాయిల్; ఇరాక్ ప్రభుత్వం తుమ్మినా, దగ్గినా అది తమ రక్షణలో వున్న దేశాలకు ప్రమాదకరం అనే సాకు చూపించి మారణ హోమం సృష్టిస్తున్నాయి అగ్ర రాజ్యాల సేనలు. కాని కాశ్మీర్‌లో అంశాతికి, అల్లర్లకు పాకిస్తాన్ కారణమని తెలిసీ; మన సైనికులు, అమాయక పౌరులు వేలాదిగా బలై పోతున్నప్పటికీ పాకిస్తాన్ భరతం పట్టడానికి ఏ కొంచెం కూడా ప్రయత్నించలేక పోతున్నది కేంద్ర ప్రభుత్వం. అమెరికా వంటి అగ్ర రాజ్యం ఎంత దుందుడుకుగా వ్యవహరించినా తతిమా ప్రపంచం కిమ్మనదు. అమెరికాను ఎదిరించి బ్రతకలేమని అందరి భయం. కాని భారత్ ఇప్పటికీ బడుగు రాజ్యం క్రిందే లెక్క. ఏ మాత్రం తప్పటడుగువేసినా, ఆ సాకు చూపించి యావత్ అంతర్జాతీయ సమాజం మనపై విరుచుక పడుతుంది. వున్నవాడిని చూస్తే భయం, లేనివాడిని చూస్తే లోకువ అనే నానుడి వ్యక్తులకే కాదు, దేశాలకూ వర్తిస్తున్నదిప్పుడు.

పాకిస్తాన్‌పై యుద్ధం ప్రకటించి వారిని సైనికపరంగా ఓడించగల్గితే - కాశ్మీర్‌లో తీవ్రవాదం ఒక్క వారంలో అణగిపోతుంది. భారత సైన్యానికి అది పెద్ద కష్టమైన పనికాదు. కాని అంతర్జాతీయ పత్రికుల దృష్ట్యా అది అసాధ్యం. అందువల్లే కేంద్ర ప్రభుత్వాలు మన సరిహద్దుల లోపలకు జొరబడిన వారిని వేటాడడం తప్ప, సరిహద్దుల తిక్రమించి వెంటాడలేక పోతున్నాయి. సైన్యము, పోలీసులు కల్సి ఎంత మందిని చంపితే, అరెస్ట్ చేస్తే - అంతకు రెట్టింపు మంది కొత్త వారిని పంపుతున్నారు పాకిస్తాన్ పాలకులు. దానితో ఇదొక రావణ కాష్ఠం వలె తయారైంది. ఈ ప్రచ్ఛన్న యుద్ధంలో కాశ్మీర్ ప్రజలు నలిగి పోతున్నారు. వారి జీవితాలు చిందర వందరలై పోతున్నాయి. ఎప్పుడేమి జరుగుతుందో తెలియని భయం; ఏ క్షణంలో ఎవరి ప్రాణం

జమీన్‌రైతు

పోతుందో తెలియని భీతావహ పరిస్థితి; వారి పరిశ్రమలు మూతపడ్డాయి; టూరిజం స్తంభించి పోయింది; జీవనాధారం కోల్పోయి లక్షలాది మంది ప్రజలు అల్లాడుతున్నారు. వ్యవసాయపు పనులూ సక్రమంగా జరగడం లేదు. యావత్ రాష్ట్రం ప్రాణాలు పిడికెట్లో పెట్టుకొని బ్రతుకుతున్నది.

విసిగి పోతున్న ప్రజానీకానికి ఉపశమనం కల్పించడానికి ప్రధాన మంత్రి వాజ్‌పాయి తనంతట తానుగా తీవ్రవాదులపై కాల్పుల విరమణ ప్రకటించాడు. సైన్యానికి ఏ మాత్రం ఇష్టంలేని ఈ నిర్ణయం వల్ల భారత ప్రభుత్వం మెతకదన్న నింద పడుతుందని తెలిసీ తీవ్రవాదం తుదముట్టించడానికి ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణకు ముందుకు వచ్చాడు ప్రధాని. దీనిపట్ల సానుకూలత వ్యక్తం చేస్తూ ప్రకటనలు చేసిన పాకిస్తాన్ ప్రభుత్వం - మరొక ప్రక్క భారత్ శాంతి ప్రతిపాదనలు భగ్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నది. ఢిల్లీలోని ఎర్రకోటపై దాడి ఇందులో భాగమే; ఎర్రకోట ద్వారం దగ్గర నిలబడి వుండే సెంట్రీలను చంపి, అదేదో మహాగొప్ప ఘనకార్యమైనట్లు తాము తల్చుకొంటే భారత ప్రభుత్వాన్ని, సైన్యాన్ని గడగడలాడించ గలమని డంబాలు పల్కుస్తున్నారు తీవ్రవాదుల చేత! ప్రధాని చర్చల ఆహ్వానం పట్ల హురియత్ కాన్ఫరెన్స్ వంటి మితవాద సంస్థలు సానుకూలంగా ప్రతిస్పందించడం వారిని గంగవెర్రులెత్తిస్తున్నది. ఆ స్పందనను భగ్నం చేయడమే వారి లక్ష్యం ఇప్పుడు.

ఏది ఏమైనా ఈ కుట్రలు, కుతంత్రాలకు ఆవేశపడకుండా కేంద్ర ప్రభుత్వం సంయమనంతో వ్యవహరించి, కాశ్మీర్ ప్రజల మద్దతు కూడగట్టి, ప్రజలే తీవ్రవాదంపై సమరం చేసే వాతావరణం సృష్టించడం అవసరం. అటువంటి సత్ప్రయత్నాలలో వాజ్‌పాయికి యావత్ భారత ప్రజానీకం అండ తప్పకుండా లభిస్తుంది. *

జమీన్‌రైతు

29-12-1950

సంపుటి:12 వెల: 0-3-0

50 ఏళ్ల క్రితం నాటి శీర్షిక

రాజాజీకి ద్వితీయస్థానం

ఉపప్రధాని సర్దార్ పటేల్ నిర్యాణానంతరం కేంద్ర పార్లమెంటు శాఖలు పునర్వ్యవస్థీకరింప బడ్డాయి. ఈ విభజనలో సర్దారు నిర్వహిస్తుండిన హోం, సంస్థానాల శాఖలు రాజాజీ, గోపాల స్వామి అయ్యంగార్లకు యివ్వబడినవి. అంటే ఉపప్రధాని స్థానపు ప్రసక్తి లేకుండా రాజగోపాలాచారికి మంత్రి వర్గంలో 2వస్థానం యివ్వబడిందన్న మాట.

మాతృపీఠం నుండియే ప్రబోధం కావలె

ఈ రోజు నెల్లూరు పురమందిరంలో పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి దుర్గాబాయమ్మగారి అధ్యక్షతన జరుగుతున్న ఆంధ్రరాష్ట్ర మహిళా సభలో ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి పొణకా కనకమ్మగారు యిట్లు ప్రసంగించిరి.

తెలుగుతల్లి రత్నమంజీరాలు మోయించు కున్నది ఈ నెల్లూరు సిమలో. కలము, హలము, కత్తి ఏకోన్ముఖంగా కేలుపట్టిన సిద్ధహస్తులకు నెలవు ఈ స్వర్ణ కేదారము. కవులు, కవయిత్రులు శతనాల రాజనాలు పండించి కావ్యకళాలక్ష్మికి నివేదన లిచ్చారు. ఈ బంగారు గడ్డలో, కవిబ్రహ్మ తిక్కనది వ్యాసపీఠము. ప్రబంధ పరమేశ్వరుడు ఎఱ్ఱనకిది పిడిదిపట్టు.

రామాయణ మహాకావ్యాన్ని నవమల్లికా గుచ్ఛాలు కట్టిన మొల్లకిది పుట్టినిల్లు. పండితులిక్కడ కంచు ఢక్కలను పదిపించారు. గాయకులు తమ గాన సుధలతో పినాకిని తోమాలు పెంపారు. మహాప్రభువు మనుమసిద్ధికిది రాజధాని. వీరులకు శూరులకు నిలయమిది. ఖడ్గతిక్కన రుధిరరాశి జరుగుస్మితముతో కదనతాండవం చేసిందీ క్షాత్రభూమిలో. వేదవ్యాసులపై కవికోకిలలు తియ్యని పాటలు పాడు

తరువాయి 10వ పేజీలో

జనవాణి

మహిళారిజర్వేషన్ బిల్లుకు మోక్షం లేదా?

మహిళల రిజర్వేషన్ బిల్లు ఎప్పటికైనా చట్టరూపం ధరిస్తుందా అన్నది ప్రశ్న. రాజకీయపక్షాల మధ్య ఏకాభిప్రాయ సాధన ద్వారా బిల్లును ఆమోదింప చేస్తామని అధికారపక్షం అంటూనే ఉన్నది కాని ఆ ఏకాభిప్రాయసాధన ఏనాటికైనా సాధ్యమా అన్నది ప్రశ్న. పార్లమెంటులో మొన్న మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు వివిధ పక్షాలు వ్యవహరించిన తీరు ఆందోళన కలిగిస్తోంది. అధికార పక్షం కూడా సమావేశాలు ముగిసేదశలో బిల్లును తీసుకురావడం మంచి సాంప్రదాయం కాదు. ప్రశాంతంగా కూర్చొని చర్చించవలసిన కీలక అంశాల విషయంలో ఎవరిష్టం వచ్చిన రీతిలో వారు వ్యవహరిస్తున్నారన్న ధోరణి కనిపిస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లుతో సంబంధం లేకుండా రాజకీయపక్షాలు, తాము పోటీ చేసే స్థానాలలో కొంత శాతం స్థానాలకు తప్పకుండా మహిళా అభ్యర్థులను ఎంపిక చేసేలా చర్యలు తీసుకోవాలన్న ప్రతిపాదన ఒకటి బలంగా ముందుకు వస్తుంది. ఇది అసలు బిల్లును నిర్వీర్యం చేసే సమస్యను పక్కదారి పట్టించేదే తప్ప మరొకటి కాదు.

నెల్లూరు షేక్ తాజుద్దీన్ సాహెబ్

రైతును నిర్లక్ష్యం చేయడం తగదు

రైతే దేశానికి వెన్నెముక అంటూనే,

తరువాయి 10వ పేజీలో

అసహాయుల ఆదరణే ప్రధానం

ప్రజల సమస్యలు తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జన్మభూమి, ప్రజల వద్దకు పాలన కార్యక్రమాల మాదిరిగానే పోలీసు శాఖ ద్వారా కూడా ప్రజలకు సకాలంలో సత్వర సేవలు అందించడానికై కొత్తగా రిసెప్షన్ వ్యవస్థ ప్రవేశపెట్టడమైనదని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చెప్పారు. ఎంబి హాలులో మంగళవారం జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన రిసెప్షన్ కానిస్టేబుళ్ల శిక్షణా కార్యక్రమం ప్రారంభోత్సవానికి జిల్లా

పోలీస్ రిసెప్షన్ కౌంటర్‌లపై ఎస్పీ

కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రిసెప్షన్ వ్యవస్థ వల్ల పోలీసులతో ప్రజలకు సత్సంబంధాలు ఏర్పడుతాయి. పోలీసు సిబ్బంది పెరగడం లేదు. కాని జనాభా మాత్రం పెరుగుతున్న దృష్ట్యా స్టేషన్లలో రిసెప్షన్ వ్యవస్థ వల్ల పోలీసులకు పనిభారం తగ్గుతుందన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సామాన్యుడికి ఎల్లవేళలా పోలీసు శాఖ సేవలు అందించడానికే జిల్లాలోని పోలీసు స్టేషన్లలో రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. స్టేషన్లకు పేదలు, బాధింపబడినవారు, పలుకుబడి లేనివారు, కష్టాలలో వున్న బలహీనులు, అసహాయులు, అసహాయులైన మహిళలు న్యాయం కోరి వస్తారు. అటువంటివారికి న్యాయం అందించడం ప్రజల విధి. ఇతర ప్రభుత్వ శాఖలతో పోలిస్తే పోలీసు శాఖ అవినీతిలో 27వ స్థానంలో వుందని, అయితే ప్రజల వ్యతిరేకతలో మాత్రం ప్రథమ స్థానంలో వుందన్నారు. ఈ వ్యతిరేకతను రూపు మాపడానికి పోలీసు స్టేషన్లను సేవా కేంద్రాలుగా గుర్తించి విధంగా నూతనంగా నియమితులైన పోలీసు రిసెప్షనిస్టులను ఎస్పీ కోరారు. జిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాక మునుపు నుంచి పోలీసు వ్యవస్థ సమాజంలో వుందని, ఆ వ్యవస్థపై ప్రస్తుతం ప్రజలకు నమ్మకం సడలిందన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి వుండేవిధంగా పోలీసు శాఖలేనన్నారు. ఎస్వీయూనివర్సిటీ ప్రొఫెసర్ మునిరత్నం శెట్టి

తరువాయి 11వ పేజీలో

పోలీసు రిసెప్షన్ కానిస్టేబుళ్ల శిక్షణా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ప్రత్యేక మేజిస్ట్రేట్ దుర్గాప్రసాదరావు, ఎస్పీ శ్రీనివాసరెడ్డి, జెసి రావత్, ఎస్వీయూ ప్రొఫెసర్ మునిరత్నంశెట్టి

రక్తంపీల్చే "రెడ్‌క్రాస్" జలగలు

రక్తం అవసరమైన పేద, మధ్య తరగతి ప్రజల ప్రాణాలు కాపాడాలన్న సదాశయంతో, ఎంతో మంది దాతల సహకారంతో నెల్లూరులో ఏర్పాటు చేసిన రెడ్‌క్రాస్ రక్తనిధికి డబ్బు, సిఫార్సుల జబ్బు సోకింది. ఈ రక్తనిధిలో ప్రాణాపాయ స్థితిలో వున్న సామాన్యులకు రక్తం ఇవ్వడం లేదు. అదనపు డబ్బు లిచ్చిన వారు, ధనవంతులు, సిఫార్సులు చేయించుకొన్న వ్యక్తులకు మాత్రం క్షణాల్లో రక్తమిస్తున్నారు. రక్తం అవసరమైన వ్యక్తులకు డాక్టర్ సిఫార్సు చేస్తే, దీన్ని తీసుకొని రక్తనిధికి వెళ్తే ఏదో ఒక గ్రూపు రక్తాన్ని, రక్తం అవసరమైన వ్యక్తుల నుంచి సేకరించి, అదనంగా 400 రూపాయలు కట్టించుకొని రక్తమివ్వాలి. ఒకవేళ ఎవరూ రక్తం ఇవ్వలేని పక్షంలో 800 రూపాయలు చెల్లిస్తే రక్తం ఇవ్వాలి. కాని రక్తనిధి నిర్వాహకుల్లో సేవాభావం మచ్చుకైనా కానరావడం లేదు. రక్తనిధి బయట స్టాక్ బోర్డులో వాస్తవంగా రక్తనిధిలో వున్న స్టాకు వివ

రక్తనిధికి డబ్బు జబ్బు

రాలు వ్రాయరు. లోపలా - బయటకు తేడాలుంటాయి. గట్టిగా మాట్లాడితే అసలు ఆ గ్రూపు రక్తమే తమ దగ్గర లేదంటారు. చేతులు తడప డమో సిఫార్సులు చేయించడమో చేస్తే స్టాకు బోర్డులో లేని రక్తపు గ్రూపు సైతం చేతికి దొరికిపోతుంది. రెడ్‌క్రాస్ నిర్వాహకుడికి ఒక అంబులెన్స్ వుంది. దానికి బాడుగలు చూపించిన క్లినిక్‌ల నుంచి రక్తనిధికి రిక్విజేషన్ వస్తే వెంటనే ఏ గ్రూపు రక్తం కావాలన్నా క్షణాల్లో ఇచ్చేస్తారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నరోగులు రక్తం కోసం వస్తే 250 రూపాయలు తీసుకొని రక్తం ఇవ్వాలన్నది నిబంధన. కాని పెద్దాసుపత్రి నుంచి ఎవరైనా వచ్చారంటే రక్తం లేదంటున్నారు. అక్టోబర్ 5తేది పెద్దాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఒక రోగికి 'ఎ' పాజిటివ్ రక్తం కావాలన్న రిక్విజిషన్ రక్త నిధికి వచ్చింది. కాని అక్కడ పనిచేసే సిబ్బంది నుంచి రక్తం లేదన్న సమాధానం వచ్చింది. ఎవరో ఇచ్చిన సలహా మేరకు రక్తనిధి నిర్వాహకుడి అంబులెన్స్‌కు బాడుగలు చూపే డాక్టర్ చేత సిఫార్సు చేయిస్తే 10 నిమిషాల్లో రక్త మిచ్చారు. డిసెంబరు 18తేది క్రైబరల్ హాస్పిటల్ నుంచి తన భార్యకు 'ఎ' పాజిటివ్ గ్రూపు రక్తం కావాలని ఓ వ్యక్తి రిక్విజిషన్ తీసుకెళ్లారు. ముందులేదని సమాధానం చెప్పారు. స్టాకు బోర్డులలోనూ ఆ గ్రూపు రక్తం లేదని కూడా వ్రాసి వుంది. కాని రక్తనిధితో సంబంధమున్న ఒక పెద్ద వ్యక్తితో సిఫార్సు చేయిస్తే తప్ప రక్త మివ్వలేదు. బ్లడ్ బ్యాంకులో రక్తాన్ని నిపుణులైన సిబ్బంది పరీక్షించాలి. కాని అటువంటి సిబ్బంది అక్కడ కొరవడ్డారు. ప్రామాణిక పరీక్షలు సరిగ్గా లేకపోవడంతో అక్కడ రక్తం తీసుకొని ఎక్కించుకొన్న కడప జిల్లా బద్వేలుకు చెందిన వ్యక్తి హెపటైటిస్ -బి వ్యాధి సోకి మరణించాడు. బ్లడ్ బ్యాంక్ నిర్వాహక కమిటీకి రెండేళ్లకొకసారి ఎన్నికలు జరగాలి. ప్రస్తుత నిర్వాహకుడు తనకు అనుకూలమైన వారికే సభ్యత్వాలు కట్టబెట్టి

తరువాయి 11వ పేజీలో

మందుల్లేని పెద్దాస్పత్రికి నిర్లక్ష్య రోగం

నెల్లూరు పెద్దాస్పత్రిలో మందుల కొరత తీవ్రంగా వుండడంతో వైద్యం కోసం వెళ్లిన సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో చేరిన వారికి అవసరమైన మందులు బయట కొనుగోలు చేసుకోమని డాక్టర్లు చీటీలు వ్రాసిస్తున్నారు. ఆసుపత్రికి అవుట్ పేషంట్లుగా వస్తున్న రోగులందరికీ రోగాన్ని బట్టిగాక ఆసుపత్రిలో వున్న ఒకే రకం మందులిస్తున్నారు. ఈ మాత్రలను రోగులు ఆసుపత్రి ఆవరణలోనే పడేసి వెళ్తున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్‌కు మందులు కొనుగోలు చేసే అధికారమున్నా, ఇటీవల జరిగిన విజిలెన్స్ దాడులను సాకుగా చూపి ఆయన ఆ పని పెట్టుకోవడం లేదు. దీనివల్ల ప్రాణాపాయ మందులను కొనుగోలు చేసుకోలేని పేదాటిక్కి జనాల ప్రాణాలు పెద్దాస్పత్రిలో వేరగాని అనంతవాయువుల్లో కలసి పోతున్నాయి. డాక్టర్ జీవన్ ఆసుపత్రి విషయాలనే పట్టించుకోవడం మానేశారు. స్కానింగ్ వంటి పరికరాలున్నా వీటితో పరీక్షలు జరిపే నిపుణులు లేకపోవడం వల్ల ఇవి నిరుపయోగమయ్యాయి. ఆసుపత్రికి వచ్చే రోగులను తమ

నెల్లూరుసంగతులు

క్లినిక్కులకు వచ్చి చికిత్స చేయించుకోమని ఇక్కడ పనిచేసే డాక్టర్లు సలహా యిస్తున్నారు. పెద్దాస్పత్రిలో పనిచేస్తున్న ముగ్గురు ఆర్థోపెడిక్ డాక్టర్లకు ఒకరంటే మరొకరి పడడం లేదు. చేతులు, కాళ్లు విరిగి ఆసుపత్రిలో చేరిన రోగులకు ముందు చూసిన డాక్టరే మళ్లీ చూడాల్సి రావడంతో అత్యవసర సమయాల్లో అవసరమైన చికిత్స అందడం లేదు. పెద్దాసుపత్రిలోని పలువురు డాక్టర్లు సెలవులు పెట్టి ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఉద్యోగాలు చేసుకొంటూ ఖుషీగా వున్నారు. సాయంత్రం 6 గంటల తర్వాత పెద్దాస్పత్రికి పోవడం ప్రాణాల మీదకు తెచ్చుకొన్నట్లే. డాక్టర్లు, నర్సులు పొరపాటున కూడా వచ్చి వైద్యం చేయడం లేదని బాధితులు వాపోతున్నారు. దీనివల్లే అత్యవసర చికిత్స కోసం పెద్దాస్పత్రిలో చేరిన రోగులు ప్రాణాలు పోగొట్టుకోవడం ఎక్కువై పోయింది. వళ్లు కాలిన వారికి, క్రానిక్ రోగులకు ప్రతిరోజూ డ్రస్సింగ్ చేయాలి. తృణమో, పణమో చెల్లిస్తేగాని వార్డు బాయ్స్ ఈ పని చేయడం లేదు. ఆసుపత్రిలో కరెంట్ పోతే ఇక చీకట్లో గడపాల్సిందే. నానాటికి పెద్దాస్పత్రిలో స్థితిగతులు దిగజారడం వల్ల మెడికో లీగల్ కేసులకు సంబంధించిన రోగుల వార్డుల్లో మినహా మిగతా వార్డుల్లో జనం కనపడడం లేదు.

రైతు సమస్యల గూర్చి పట్టించుకోండి

కనీస మద్దతు ధరలేక రైతులు ఇబ్బందిపడుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రకటనలివ్వడం హాస్యాస్పదమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పాతిపల్లి పాంబయ్య దుయ్యబట్టారు. 24తేది అందిరాభవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కల్తీ ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయం జోరందుకొని రైతులు దారుణంగానష్టపోతున్నారు. గిట్టుబాటు ధరల్లేక ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదన్నారు.

తరువాయి 11వ పేజీలో

ఎవరికి వారే యమునాతీరే

జిల్లా కలెక్టరుకు, జిల్లాలోని వివిధ శాఖాధికారుల మధ్య సమన్వయం లేదని 27తేది జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా సంఘ సమావేశంలో తేట తెల్లమయ్యింది. వివిధ శాఖల్లో అభివృద్ధి పనులు మంజూరుకు నిధుల కోసం కలెక్టరుకు అధికారులు ప్రతిపాదనలు పంపడం లేదు. సమీక్షా సంఘం సమావేశంలో

జిల్లా అధికారుల తీరు అయోమయం

ప్రజాప్రతినిధులు గట్టిగా నిలదీసేసరికి అధికారులు నిధులు లేక పనులు చేయడం లేదని చెప్పేసరికి కలెక్టర్ నిశ్చేష్టులయ్యారు. అధికారులు తనకు ప్రతిపాదనలు పంపకుండానే ఈ విధంగా ప్రకటించడాన్ని కలెక్టర్ తప్పుపట్టి ఈ ధోరణి మా ర్చుకోవాలని సలహా యిచ్చారు. గిల్లికజ్జాలు పెట్టుకొని నెల్లూరు పట్టణ దక్షిణ ప్రాంతానికి నీటి సరఫరా కాకుండా చేసిన పబ్లిక్ హెల్త్‌శాఖ, విద్యుత్ శాఖాధికారులను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎక్కాల రామచంద్రరావు మందలించారు. వుదయంపట్టు పల్లి 'ఎమ్మెల్యే బ్రదర్స్' వివేకానందరెడ్డి, రామనారాయణ రెడ్డి 27తేది జరగాల్సిన ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు సమావేశాన్ని వాయిదా వేయించారు. ఎమ్మెల్యే నిధుల దుర్వినియోగంపై ఒక పత్రికలో వచ్చిన వార్తపై వివేకానందరెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డిల మధ్య రసవత్తర వాదన జరిగింది.

సమావేశం ప్రారంభంకాగానే ఈ వారంలో మరణించిన రాష్ట్రమంత్రి హీరారెడ్డి మరణానికి సంతాపాన్ని ప్రకటించాలన్న తీర్మానాన్ని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రతిపాదించారు.

తరువాయి 8వ పేజీలో

ఆత్మకూరు హాస్టళ్లు- నరకలోక లోగిళ్లు

ఆత్మకూరులోని ప్రభుత్వ హాస్టల్లో వుండే విద్యార్థులకు వార్డెన్లు అధ్వాన్నపు తిండిని పెడుతున్నారు. నాసిరకంగా బియ్యంతో చేసిన అన్నం వండిపెడుతున్నారు. ఈ అన్నంలో చివరకు పురుగులు కూడ కనిపిస్తుంటాయని పిల్లలు వాపోతున్నారు. మెను ప్రకారం

జిల్లావార్తలు

కూరలు సరిపాటున కూడా వేయడం లేదు. ప్రతిరోజూ మార్కెట్‌లో కుళ్లిపోయిన కూరగాయలతో సాంబార్ చేసి పోసిపెడుతున్నారు. మిగిలిన సాంబారును మరుసటిరోజు వేడిచేసి పెడుతున్నారు. వారానికో రోజు పెట్టాల్సిన మాంసం, కోడిగుడ్లు బాలికలు చూసి కూడా చాలా రోజులయ్యాయంటున్నారు. ఎవరైనా ఉన్నతాధికారులు వచ్చిన రోజు మాత్రం ఇవి చేసిపెడతారట. ఇక్కడి బాలికల బిసి హాస్టల్, ఎస్‌సి జూనియర్ హాస్టల్‌కు భార్యా, భర్తలు వార్డెన్లుగా కొనసాగుతూ హాస్టల్ సరుకులన్నీ బహిరంగ మార్కెట్‌కు తరలిస్తున్నారు.

అధ్వాన్నంగా అదనపు భవనాల నిర్మాణం

ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 10 లక్షల రూపాయల నిధులు వెచ్చించి నిర్మిస్తున్న ఆపరేషన్ థియేటర్, గాన్పుల గదిని అత్యంత నాసిరకంగా కడుతున్నారు. వీటి నిర్మాణంలో సిమెంటుకు బదులుగా ఎక్కువ పాళ్లు ఇసుక కలుపుతున్నారు. పని జరుగుతున్న తీరును ఆర్‌అండ్‌బి శాఖాధికారులు పర్యవేక్షించడం లేదు. ఆసుపత్రిలో పాత భవనం పగుల గొట్టేందుకు 20 మంది కూలీలకు 15రోజులు పట్టింది. ప్రస్తుతం కడుతున్న భవనాలను ఒక్కరోజులోనే సులభంగా కూల్చేయవచ్చు. పదికాలాల పాటు ఉండాల్సిన భవన నిర్మాణాన్ని

తరువాయి 11వ పేజీలో

పెన్నా బరాజు అక్రమ తరలింపుకు నిరసనగా జిల్లామంత్రి ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బృందం. ఫోటోలో వివేకానంద రెడ్డి కూడా వున్నారు.

పనికి సోంబేర్లు - లంచాలకు పోతురాజులు

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో పనిచేసే అధికారులు పనిపాట లేకుండానే సంవత్సరానికి 2కోట్ల రూపాయలు మామూళ్ల రూపంలో అందుకొని జల్సాగా కాలం వెళ్లదీస్తున్నారు. నెల్లూరు, ఒంగోలు, గుంటూరు జిల్లాలకు కలిపి ఒంగోలులో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జోన్ కార్యాలయం వుంది. దీనిలో ఇద్దరు అసిస్టెంట్ ఎక్సైజ్ కమీషనర్లు, నలుగురు సిఐలు, ఆరుమంది ఎస్‌ఐలు, 18 మంది

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఏడాదికి రెండు కోట్ల మామూళ్లు

కానిస్టేబుళ్లు పని చేస్తున్నారు. మూడు జిల్లాల పరిధిలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి మద్యం అమ్మకాలు జరుపుతున్నా, ఇతర రాష్ట్రాల నుంచి నాన్‌డ్యూటీ మద్యం తెచ్చి అమ్ముతున్నా వీరు షాపులపై దాడి చేసి పట్టుకోవాలి. కాని అక్కడ పనిచేసే సిబ్బంది పొరపాటున కూడా ఆ పని చేయడం లేదు. మూడు జిల్లాల పరిధిలో వున్న వెయ్యి బ్రాందీ షాపుల నుంచి నెలనెలా ఒక్కొక్కరి వద్ద రెండువేల రూపాయలు వసూలు చేసుకొని జీవించేస్తున్నారు. ఈ మొత్తాలను వసూలు చేసేందుకు నెల్లూరు జిల్లాకు వీరభద్ర రావు, ఒంగోలుకు రవికుమార్, గుంటూరుకు రవీంద్రనాథ్ అనే సిఐలు, అసిస్టెంట్ కమీషనర్లు డిప్యూట్ చేశారు. నెల మామూళ్లు సక్రమంగా ఇవ్వని షాపులపై మాత్రమే వీరు దాడులు చేసి దడబడలు సృష్టిస్తారు. ఈ విధంగా వసూలు చేసిన మొత్తాల్లో నెలకు 5లక్షలు వంతున ఏసిలకి ఇస్తారు. సిఐలు ఒక్కొక్కరు 1.25 లక్షలు, ఎస్‌ఐలు 50వేలు, కానిస్టేబుళ్లు 10వేల వంతున పంచుకొంటారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ విధంగా సంపాదించిన డబ్బును ఎక్కువ శాతం ఒంగోలులోని బ్రాందీ షాపుల్లో పెట్టుబడి పెట్టి వున్నట్లు తెలిసింది. ఈ మధ్య నెల్లూరు ఎస్పీ శ్రీనివాసరెడ్డి మూలంగా బ్రాందీ షాపుల వ్యాపారం దెబ్బతినగా, మామూళ్లు ఇవ్వడం ఆలస్యమయ్యే సరికి నెల్లూరు బ్రాందీ షాపుల మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ దౌర్జన్యం ఎక్కువైనట్లు తెలిసింది. ప్రభుత్వ శాఖల్లో ఈ విధంగా అవినీతి పెచ్చుపెరిగి పోతుంటే ఏసిబి వాళ్లు ఏంచేస్తున్నారబ్బా?

గూడూరులో కరవు సదస్సు

ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గూడూరు డిఎన్‌ఆర్ కమ్యూనిటీ హాల్‌లో 21తేది కరవు సదస్సు జరిగింది. సిపిఐ (ఎం.ఎల్) యూనిటీ ఇనిషియేటివ్ నాయకుడు ముప్పాళ్ల భార్గవశ్రీ మాట్లాడుతూ కరవు నానాటికీ తీవ్రరూపం దాల్చడానికి పరిపాలిస్తున్న దోపిడి పాలక వర్గాలే కారణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కరవును నిర్మూలించటంలో చిత్తశుద్ధి లేనందువల్లే కరవు తీవ్రరూపం దాల్చుతుందన్నారు. ప్రధానిగా పి.వి. నరసింహారావు ఉన్నప్పుడు ఆయన డంకెల్ ప్రతిపాదనలపై సంతకం చేసిన దాని దుష్ఫలితాలు నేడు అన్ని రంగాల ప్రజానీకం అనుభవిస్తున్నారన్నారు. రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వైనుపీత, ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, సిపిఐ నాయకుడు పి.హెచ్. ప్రభాకర్, సిపిఎం నాయకులు చిట్టేటి రమణారెడ్డి, రాజగోపాల్ సదస్సులో పాల్గొన్నారు.

లెక్కా పక్కా చెప్పని ఆర్టీసి

నెల్లూరు ఆర్టీసి రెండవ డిపోలో దినసరి వేతనంపై పని చేస్తున్న 100 మంది క్యాజువల్ ఉద్యోగుల నుంచి జీతంలో పిఎఫ్ ఖాతాకు వసూలు చేస్తున్నారు. 1997 నుంచి వుద్యోగుల జీతంలో నుంచి 50రూపాయలు, ఆర్టీసి 50 రూపాయలు మొత్తం 100 రూపాయలు అకౌంట్ నెంబరు 1050లో జమ చేస్తున్నారు. కాని ఎవరి పేరిట ఎంతెంత మొత్తం వుండేది చెప్పడంలేదు. బస్ స్టేషన్‌లోని వాషింగ్ ప్లాంట్, క్లీనింగ్ తదితర కష్టమైన పనులు చేసే వుద్యోగులు పని మానేసినప్పుడు రావల్సిన మొత్తాల గురించి తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులకు తెలిపినా ప్రయోజనం లేకుండా పోయిందని

తరువాయి 8వ పేజీలో

శ్రీలక్ష్మి తప్పుకు పనబాకపై నింద

ఎపిసిసి సభ్యత్వాల్లో పెద్ద పీట

ఎపిసిసి సభ్యత్వాల్లో నెల్లూరీయు లకు పెద్ద పీట వేశారు. పిసిసి సభ్యులు 83 మంది సభ్యులు, 26 మంది కో - ఆప్టెడ్ సభ్యులు వెరసి 109 మందితో తయారైన ఏపిసిసి జాబితాలో ఏడు మంది నెల్లూరీయులు స్థానం సంపా దించుకోగలిగారు. నెల్లూరు కోటా నుంచి మాజీ ఎమ్పీలు పనబాక లక్ష్మి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, నేదురుమల్లి పద్మనాభ రెడ్డిలకు ఏపిసిసి సభ్యత్వాలు లభిం చాయి. మాజీ ముఖ్యమంత్రి, వరసారావు పేట ఎమ్పీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గుంటూరు జిల్లా నుంచి, తిక్కవరపు సుబ్బరామిరెడ్డి వైజాగ్ నుంచి, చింతా మోహన్ చిత్తూరు జిల్లా నుంచి ఏపిసిసిలో బెర్త్‌ను పొందారు. ఒంగోలు మాజీ ఎమ్పీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి కోఆప్టెడ్ కోటాలో ఏపిసిసిలో బెర్త్ లభించింది. ఏపిసిసికి ఎన్నికైన ఏడు మందిలో ఆరు మంది వారు ప్రాతినిధ్యం వహించే జిల్లాల్లో పిసిసి సభ్యులుగా ఎన్నిక కాగా, చింతామోహన్ మాత్రం దొడ్డిదారిన విజయవాడ జిల్లా నుంచి ఏపిసిసిలో స్థానం సంపాదించారు.

బావమరుదుల చట్టాపట్టాల్

తామిద్దరం కలసి కాపురం చేస్తున్నామన్న సంగతిని పదుగురికి తెలియజేయడం కోసం బావమరుదులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి 27తేది జరిగిన జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో చట్టా పట్టాలేసుకొని తిరిగారు. సమావేశానికి ఇద్దరు కలసి రావడంతో పాటు, ప్రక్క ప్రక్కనే కూర్చున్నారు. ప్రశ్నోత్తర సమ యంలో ఒకరికొకరు సమాచారం అందించుకోవడం కోపాటు, భోజనానికి సైతం ఇద్దరు కలసి వెళ్లారు. ఇద్దరి మధ్య ఇంత గాఢానుబంధం ఎలా ఏర్పడిందని నెల్లూరు ఎమ్మెల్యే వివేకా నందరెడ్డి భోజన సమయంలో వివిధ్దరిని వాకబు చేయడం కనిపించింది.

రంజాన్ ప్రార్థనల్లో కలెక్టర్

గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని దర్గామిట్టలోని ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనల్లో జిల్లా కలెక్టర్ కె. ప్రవీణ్‌కుమార్ స్వయంగా పాల్గొ న్నారు. జన్నతమాస్సైన్‌ను వినవాయిస్తే ఈ విధంగా ముస్లింలతో కలసి ప్రార్థనల్లో పాల్గొన్న తదుపరి కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌ని. ఎప్పటి మాదిరిగానే నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి 'సాయిబు' వేషంలో వచ్చి రంజాన్ ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలందజేశారు.

స్వచ్ఛంద సంస్థలపై సిఐడి దర్యాప్తు

విదేశీ, స్వదేశీ నిధులందుకొంటున్న జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల పని తీరుపై సిఐడి పోలీసులు దర్యాప్తు ప్రారం భించారు. జిల్లాలోని ఎక్కువ భాగం స్వచ్ఛంద సంస్థలు నిధులు అందు కొని స్వాహా చేయడమే గాని, ప్రజల కోసం ఖర్చు చేసే బాపతు తక్కువేనవాలి.

మాజీ ఎమ్పీ శ్రీమతి పనబాక లక్ష్మి అనవసర వివాదంలో చిక్కుకు పోయారు. ఆమె ఎమ్పీగా వున్నప్పుడు నియోజక వర్గ అభివృద్ధి పథకం క్రింద వచ్చే నిధులను కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి కేటాయించారని ఒక దినపత్రిక సంచల నాత్మక వార్త ప్రచురించింది. దాదాపు 45 లక్షల రూపాయల విలువైన పనులు ప్రసన్న ఈ పథకం క్రింద సంపాదిం చారట. తెలుగుదేశం ఎమ్మెల్యేకు నిధులు ఇవ్వడం ఒక వివాదం; ఆమె పదవి నుంచి దిగిపోయిన తర్వాత పాత తేదీలు వేసి పనులు మంజూరు చేయడం మరొక వివాదం; ఇచ్చిన నిధులు దుర్వినియోగం అయ్యాయన్నది వీటన్నిటిని మించిన వివాదం. గత లోక్‌సభ రద్దయిన తర్వాత అప్పటి ఎమ్పీలకు కోటి రూపాయల మేర నిధులు మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వం. అవి నియోజక వర్గాలకు చేరే సమయానికి పార్లమెంట్ ఎన్నికల తేదీలు ప్రకటించేయడంతో కలెక్టరు కొత్త మంజూరులేవీ ఇవ్వలేదు. కాని ఎమ్పీలు మాత్రం ఎన్నికల ప్రచారంలో తమ రాజకీయ అవసరాల కోసం కొన్ని కోట్ల రూపాయల విలువకు సిఫార్సు చీటీలు మాత్రం పంచి పెట్టేశారు. పనబాక లక్ష్మి సైతం అల్లూరు, కోవూరు, రాపూరు, గూడూరు నియోజక వర్గాలకు దాదాపు మూడున్నర కోట్ల విలువ కల్గిన పనులకు సిఫార్సులు చేశారట. అప్పటికి మిగిలి వుండిన నిధి మాత్రం కేవలం ఒక కోటి. ఎన్నికలు కాగానే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అప్పటి కలెక్టర్ శ్రీమతి శ్రీలక్ష్మిని కలసి మంజూరు అడిగారట. కాని సమయం మించి పోయిందని ఆమె వారిని త్రిప్పి పంపారు. దానితో అందరూ ఆ సంగతి మర్చిపోయారు. నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారు ఈ మిగిలిపోయిన నిధుల నుంచి తమ కోరిన పనులు కొన్నిటికి కేటా యింపులు జరిపించమని కేంద్రంలోని సంబంధిత మంత్రి ద్వారా లేఖ వ్రాయిం చినా - కలెక్టర్ గారు అది వీలు కాదని సమాధానం చెప్పారట.

కేటాయింపులో పక్షపాతం - ఆరగింపులో అక్రమం!

కాని ఆమె ఎప్పుడో నాలుగైదు నెలల తర్వాత వెనుక తేదీ వేసి సంతకం చేసి కోవూరుకు నిధులిచ్చారు. అప్పట్లో కలెక్టరుకు, ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి మధ్య వున్న సంబంధాలు తెలిసిన వారికి ఇందులో ఆశ్చర్యపడ వలసినదేదీ లేదని తెల్సుకొనే అర్థమైపోతుంది. పనబాక లక్ష్మి ఇచ్చి వుండిన సిఫార్సు చీటీలలో నుంచి తనకు నచ్చిన పనులు ఎంపిక చేసుకొని కలెక్టర్ చేత సంతకం పెట్టించారు ప్రసన్న. ఆయన కోరితే తెల్లకాగితంపై సంతకం పెట్టి, ముద్రవేసి ఇవ్వడానికి ఆమె సిద్ధంగా వుండేది!

కాని ఇప్పుడు నింద పనబాక లక్ష్మిపై పడింది. ఆమె ప్రసన్నతో లాలూచీ అయ్యి పనులు ఇచ్చిందని ప్రచారం చేస్తున్నారు కొందరు. అది నిజం కానేకాదు. ఎమ్పీ నిధుల విషయం లోనే కాదు - గ్యాస్ కూపన్ల పంపిణీ పంపకంలోనూ అత్యంత పారదర్శకంగా, నిజాయితీగా వ్యవహరించిన వారామె. ఇప్పటి ఎమ్పీల వలె పనులు అమ్ముకొనే తత్వం ఆమెకు లేదు. ప్రసన్న, అప్పటి కలెక్టరు కలిసి చేసిన తప్పుడు పనికి ఆమె వివాదంలో చిక్కుకోవలసి వచ్చింది.

అయితే ఈ విషయంలో విచారణ జరపవలసిన అంశం ఒకటి వుంది. నిధులు తరలించుక వెళ్లిన ప్రసన్న, అప్పటికే పంచాయతీరాజ్ విభాగం పూర్తి చేసిన పనులు మళ్లీ చేసినట్లు రికార్డు వ్రాయించి ఈ మొత్తం స్వాహా చేశారని ఆరోపణగా వుంది. ఇప్పటి కలెక్టర్ గారు ఈ ఆరోపణలలోని నిజమెంతో తేల్చడం అవసరం.

జనవరి 1 నుంచి టౌన్ బస్సులు నడవవా?

ట్రాఫిక్ పోలీసులు విపరీతంగా వేస్తున్న జరిమానాలకు నిరసనగా జనవరి 1తేది నుంచి టౌన్ బస్సులను నిలిపివేయాలని టౌన్‌బస్సుల యజ మానుల సంఘం నిర్ణయించింది. ఎస్పీగా కె. శ్రీనివాసరెడ్డి బాధ్యతలు తీసుకొన్నది మొదలు టౌన్‌బస్సులకు తిప్పలొచ్చి పడ్డాయి. ట్రాఫిక్ నిబంధనలు పాటించని, నిర్ణీత రూట్లలో తిరగని బస్సులపై విపరీతంగా జరిమానాలు విధించారు. ఎస్పీ చేపట్టిన సంస్కరణల మూలంగా మెయిన్ రూట్లలో తిరిగే బస్సులకు ఆదాయం పెరిగినా, రాంగ్ రూట్లలో తిరిగే బస్సులకు నష్టమొస్తుందట. బస్సులు నిలిపివేయాలనే విషయమై టౌన్‌బస్సుల యజమానుల్లో తేడాలొచ్చినట్లు తెలిసింది. దీనివల్ల టౌన్ బస్సులు నడుస్తాయా, లేదా అనేది 31తేది తేలుతుంది.

ఆసుపత్రిలో ధనేంకుల

ప్రతిపక్ష నేత ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే ధనేంకుల నరసింహం తీవ్ర అనారోగ్యంతో 25తేది నెల్లూరులోని బొల్లినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ధనేంకుల త్వరగా కోలుకోవాలని మనసారా కోరుకొంటున్నాం.

ఎస్ఐ వేధింపులకు కానిస్టేబుల్ ఆత్మహత్య

ఎస్ఐతో దోస్తీగా వున్న దొంగను పట్టించాడన్న కోపంతో ఓ కానిస్టేబుల్‌ను ఎస్ఐ వేధిస్తుండడంతో వీటికి తాళలేక అతను నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యా యత్నం చేశాడు. నెల్లూరు టౌన్ ఐదవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మిలటరీ కాలనీకి చెందిన మెంటల్ దాస దొంగతనాలు చేయడంలో సిద్ధహస్తుడు. పగలు ఆటో డ్రైవర్, రాత్రి దొంగతనాలు చేసేవాడు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చి క్రైం ఎస్ఐ పెంచలయ్యతో మాట్లాడి వెళ్లే

తరువాయి 7వ పేజీలో

నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ కొరవ

వారు. పనిచేస్తున్న రోజల్లా ప్రత్యేక డ్రెస్‌ ఉంగరం, మెడలోని చైను మార్చి వస్తుం డేవాడు. స్టేషన్‌లో పనిచేసే కానిస్టేబుల్‌ కృష్ణకు ఇతడి మీద అనుమానం వచ్చింది. ఎస్‌ఐకు చెబితే కొరికొట్టారు. కృష్ణ ఎస్పీ శ్రీనివాసరెడ్డికి ఈ విషయమై ఒక ఉత్తరం వ్రాయడంతో, ఆయన ప్రత్యేక దర్యాప్తుకు ఆదేశించారు. ఈ దర్యాప్తు వల్ల బాషా నుంచి 350 సవర్ల బంగారు, నాలుగు దేవతా విగ్రహాలను పోలీసులు స్వాధీనం చేసుకోగలిగారు. ఈ బాధలు భరించలేక సున్నిత మనస్కుడైన కృష్ణ నిద్రమాత్రలు మింగారు. సకాలానికి ప్రభుత్వ ఆసు పత్రికి తరలించడంతో కృష్ణ కోలుకొంటు న్నారు. నిజాయితీ కానిస్టేబుల్‌ ఆత్మహత్య చేసుకొనేలా చేసిన ఎస్‌ఐకు ఎస్పీ తగిన రీతిలో దండన విధించాలి.

ప్రాక్టీస్‌ ఆపేసి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్నారు. వీరి కుటుంబానికి, సహచరుడ్ని కోల్పోయిన రుగ్గాల్లి రమ ణయ్యకు మా సానుభూతి.

పంచాయితీ

మొదటి పేజీ కొరవ

ఓటును ప్రభావితం చేయవచ్చునన్నది చంద్రబాబు విశ్వాసమట.

కరెంటు ఛార్జీల పెంపకం, గిట్టు బాటు ధరలు లేక రైతుల బాధలు, ఆర్టీసి ఛార్జీల పెంపు వంటి వాటి వల్ల రాష్ట్రంలో ప్రజానీకం తమ ప్రభుత్వంపై మండిపడుతున్నదని, ఇప్పట్లో ఏ ఎన్నిక జరిపినా తమ అభ్యర్థు లకు శృంగభంగం తప్పదని చంద్రబాబు బాగా అర్థం చేసుకున్నారు. కనీసం నాలుగేళ్ళపాటు రాష్ట్రంలో ఎన్నికలు జరిపించే అవసరం లేని పరిస్థితి కల్పిస్తే - తాను ప్రజలకు కష్టం కల్గించే మరిన్ని నిర్ణయాలు స్వేచ్ఛగా తీసుకునే వీలు వుంటుందని; వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి వాటి ఫలితాలు కన్పడి, తనను ప్రజలు బాగా సమర్థిస్తారని తనకు నమ్మకం వుందని; అయితే ఈ పంచాయతీలు వచ్చి తన ప్రణాళిక లన్నిటినీ విఫలం చేస్తున్నాయని విసు క్కొంటున్నారు ముఖ్యమంత్రి. రేపు ఏప్రిల్‌ నుంచి కరెంట్‌ ఛార్జీలు పెంచ వలసి రావడం ఆయనను మరీ చికాకు పరుస్తున్నది.

మండలాలు, జిల్లా పరిషత్‌లలో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలైతే ఎటువంటి ప్రమాదం ముంచుకొని వస్తుందో ఆయనకు బాగా తెలుసు. స్థానిక సంస్థలన్నిటిలో ప్రతిపక్షాలు పెత్తనం చేస్తే ప్రభుత్వ పాలన కొనసాగించలేని స్థాయిలో వత్తిడి ఎదురౌతుంది. పైపెచ్చు ఎమ్మెల్యేలను నియంత్రించడం, పార్టీలో చీలిక రాకుండా రక్షించుకోవడం పెద కష్టంగా మారుతుంది. అందుకే ఆయనను ఎన్నికలంటేనే చలి జ్వరం ముంచుక వస్తున్నది.

సిమ్స్‌ హెల్త్‌ బేబీ షోలో ఒకటి - మూడు సంవత్సరాల మధ్య బాలుర విభాగంలో ఆశిష్‌కు బహుమతి అందజేస్తున్న డాక్టర్‌ శ్రీధర్‌, ప్రక్కన తల్లిదండ్రులు

సిమ్స్‌హెల్త్‌ బేబి షో

నెల్లూరు పొగతోటలోని సిమ్స్‌ చిన్నపిల్లల వైద్య కేంద్రం 24తేదీ నిర్వహించిన హెల్త్‌బేబీ షో బ్రహ్మాం డంగా జరిగింది. పోటీల్లో 351 మంది పిల్లలు పాల్గొన్నారు. ఒక సంవత్సరం లోపు పాపాయిల్లో సాయి, వినాక్‌, నిఖిత విజేతలుగా నిలిచారు. ఒకటి - మూడు సంవత్సరాల మధ్య బాలికల్లో వైష్ణవి, శ్రైనవలోవి, చరిత, ఒకటి - మూడు సంవత్సరాల మధ్య గల బాలురల్లో కిరణ్‌తేజ, అభిషేక్‌, ఆశిష్‌ వరుస స్థానాల్లో నిలిచారు. ఒకటి - మూడు సంవత్సరాల బరువు తక్కువగా, నెలలు తక్కువగా పుట్టిన పాపాయిల్లో వినీల్‌, కృష్ణసాయి, పవన్‌తేజ, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు సిమ్స్‌ ఎం.డి. డాక్టర్‌ శ్రీధర్‌ బహుమతులు పంచారు.

మరణం

పాతతరం ఆడిటర్ల ద్వయం రామన్‌ అండ్‌ రమణగా ప్రసిద్ధులైన వారిలో రామన్‌ అనబడే పెందాజ్జుల జానకిరామయ్య (79) 29తేది మరణిం చారు. గత మూడేళ్ల నుంచి రామన్‌

జిల్లా కన్స్యూమర్‌ ఫోరం కోర్టు, నెల్లూరు

I.A. No. 22/2000

C.D. No. 632/98

ఎస్‌. వెంకటేశ్వర్లు - వాది

Vs.

M/s. శ్రీల ఫైనాన్స్‌ అండ్‌ చిట్స్‌ ప్రై లిమిటెడ్‌ R-1 : Sk. అమీర్‌, R-2 : పి. విజయ భాస్కర్‌ రెడ్డి - ప్రతివాదులు

అందుమూలముగా తెలియజేయడం ఏమనగా పై సందర్భ గల కేసులో 2-1-2001 తేదీన ప్రతివాదుల నోటీసు నిమిత్తమై యున్నది. ఆ దినం ఉదయం 10.30 గంటలకు మీరు కాని, మీ వకీలు ద్వారా కాని హాజరు కానిచో ఏకపక్షముగా తీర్మానించబడును.

N. NAGARAJU, B.A. B.L., Advocate, Nellore

జిల్లా కన్స్యూమర్‌ ఫోరం కోర్టు, నెల్లూరు

I.A. No. 23/2000

C.D. No. 573/99

బి.కె. శేఖర్‌ - వాది

Vs.

M/s. శ్రీల ఫైనాన్స్‌ అండ్‌ చిట్స్‌ ప్రై. లిమిటెడ్‌ R-1 : Sk. అమీర్‌, R-2 : P. విజయ భాస్కర్‌ రెడ్డి - ప్రతివాదులు

అందుమూలముగా తెలియజేయడం ఏమనగా పై సందర్భ గల కేసులో 2-1-2001 తేదీన ప్రతివాదుల నోటీసు నిమిత్తమై యున్నది. ఆ దినం ఉదయం 10.30 గంటలకు మీరు కాని, మీ వకీలు ద్వారా కాని హాజరు కానిచో ఏకపక్షముగా తీర్మానించబడును.

N. NAGARAJU, B.A. B.L., Advocate, Nellore

మూడు ద్వారాల కప్పు- గృహస్థుభవితకు ముప్పు

బేసి సంఖ్యలోని 'ఉయిస్థుల' లెక్కల పట్ల ప్రజల్లో చాలా అనుమానా లున్నాయి. ముఖ్యంగా మూడువాకిళ్లను గురించిన విశిమిత చాలా మందిలో వున్నది.

ప్రజల మనసుల్లోని సవాలక్ష ప్రశ్నలకు సమాధానంగా ఈ అంశాలు వివరిస్తున్నాను. గుమ్మాలని, ద్వారాలని, వాకిళ్లని, మూతలని, దర్వాజాలని రాష్ట్రంలో అనేక రకాలుగా 'ద్వారాన్ని' పిల్చుకుంటున్నారు.

తెలంగాణాలో అయితే 'గది మూతలని' అంటారు. వేదాల్లో సప్త, దశ, ఏకాదశ ద్వారాల ప్రస్తావన ఉన్నాయి. సప్తద్వారాధీశుడని 'తిరుమల గిరివాసునికి' పేరు. ఇలా ఎన్నయినా చెప్పుకోవచ్చు. వాస్తు, సైన్సుకు ప్రతీక ద్వారాలు. కిటికీలు శాస్త్ర ప్రకారం జనుల ఆరోగ్యాన్ని, అవసరాన్ని, సౌకర్యాల్ని దృష్టిలో పెట్టుకొని, నిర్దేశింపబడింది వాస్తు. అందువల్లే 'వసతియేత్ ఇతి వాస్తుః' అన్నారు. ఇతిహాస, వేద వాఙ్మయాలు అయ్యేలకాలంలో ఊపిరులు పోసుకున్నవి. ద్వారాలు, ద్వారపాల

వాస్తుసంగతులు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 338159

కులూ, ఇటు వాస్తు శాస్త్రంలోనూ, ఆగమశాస్త్రంలోనూ వర్ణింపబడ్డాయి.

వీటిలో సింహద్వారం (ఉత్తమ) ప్రధాన ద్వారంగానూ, ద్వితీయ ద్వారం (మధ్యమ), తృతీయ ద్వారం (అధమం), చతుర్థ ద్వారం (ప్రశస్తం) తర్వాత స్థానాలు పొందినట్లుగానూ వాస్తు చెబుతోంది.

బేసిసంఖ్యల కథ!

హైందవ, హైందవేతర జీవన ప్రయాణంలో సరిసంఖ్యలకు ప్రాధాన్యత, బేసి సంఖ్యలకు అప్రాధాన్యత ఆదిగా వస్తున్నదే.

అయితే ప్రజల బేసి సంఖ్యలైన 3, 5, 7, 9లను తిరస్కరించారు.

అందువల్లే గృహ నిర్మాణంలో కూడా బేసి సంఖ్య ద్వారాలకు ప్రాముఖ్యత లేదు.

బేసిపట్ల శాస్త్రం దృష్టి!

ప్రాచీన శాస్త్రాల్ని పరిశీలిస్తే 'బేసి' సంఖ్యలకున్న అతిప్రాధాన్యత మనకు అవగతమవుతుంది. ఉదా: 3సంఖ్యను తీసుకోండి. ముగ్గురమ్మలు, త్రివేణి సంగమం, త్రిలింగదేశం, త్రిలోకాలు ఇలా మూడు సంఖ్యను.

7వ సంఖ్యకు సప్తగిరులు, సప్తర్షులు, సప్తపది, సప్తవర్ణాలు వంటి పదాలు, అలాగే 9వ సంఖ్యకు నవగ్రహాలు, నవరాత్రులు, నవధాన్యాలు పదాలు విపరీత ప్రచారంలో వున్నాయి. వివిధ ద్వారాల గురించి తెలుసుకొని, ఏ స్థితిలో మూడు ద్వారాలు యజమానికి ముప్పుగా పరిణమిస్తాయో చూద్దాం.

ఏకద్వారం!

ఏక ద్వారం సరైన రీతుల్లో వుంటే యజమాని అతి త్వరలో ధన, కనక, వస్తు, వాహనాలతో తులతూగుతాడని శాస్త్రం చెబుతోంది.

ఈ ద్వారాలు తూర్పు, ఉత్తరాల్లో మాత్రమే పెట్టుకోవాలి. అదీ ఉచ్చస్థానంలో ఈశాన్యంలో ఏర్పాటు చేయాలి. తూర్పు ఇంద్ర, ఉత్తర కుబేర, ఈశాన్యం 'ఈశ' స్థానాలు యజమానికి అనుకూలించి అతని స్థితి మెరుగవుతుంది. అదే ఏకద్వారం పశ్చిమ, దక్షిణ దిశాగృహాలకు పనికిరాదు. అలాగే నైరుతి, ఈశాన్యపు గదులకు 'ఏకద్వారం' శాస్త్రం సమ్మతిస్తున్నది.

రెండు ద్వారాలు!

రెండు ద్వారాలు తూర్పు పడమర, తూర్పు ఉత్తరాల్లో రావచ్చు. ఉత్తరం, దక్షిణ దిశలో రెండు ద్వారాలు మాత్రమే రావడం 'శుభసూచకం' కాదు.

మూడు ద్వారాలు!

ఒక ఇంటికి, రెండు విధాలుగా మూడు ద్వారాలుండవచ్చు. మొదటిరకం మొత్తం ఇంటికి మూడు ద్వారాలు మాత్రమే పెట్టుకొనే పక్షంలో తూర్పు, ఉత్తరం, పశ్చిమం పెట్టుకోవాలి. రెండవ విధానం ప్రకారం తూర్పు, ఉత్తరం, దక్షిణం పెట్టుకోవాలి. అయితే ఏ పరిస్థితులలోనూ తూర్పు, ఉత్తరాలను పరిహరించి పశ్చిమ దక్షిణాల్లో ద్వారాలు పెట్టుకోకూడదు. అందువల్ల 'నడక' వక్రత ఏర్పడి, ఇంట్లో 'నడత' చెడిపోతుంది.

నాలుగు ద్వారాలు

స్థలమూ, దిక్కులకి వున్నప్పుడు అంటే 90 డిగ్రీలు వుంటే ఇంటికి నాలుగు ద్వారాలు తూర్పు, పడమర, దక్షిణాల్లో ఉచ్చస్థానాల్లో ఏర్పాటు చేసుకోవచ్చు.

ఉచ్చనీచాలు ఏమిటి?

ఉచ్చం, ఉచ్ఛస్థానం, అధికస్థితి, శ్రేష్ఠం అవుతుంది. నీచం అధమా, అపవిత్రం, ధననాశని అవుతుంది. తూర్పు, ఉత్తరాల్లో సగభాగానికి ఈశాన్యం వైపు ఉచ్చం - అదే వాయువ్యం వైపు నీచం. అట్లాగే పడమర, దక్షిణాల్లో సగభాగం వాయువ్యం, ఆగ్నేయాలు ఉచ్చం. అదే నైరుతి నీచం అవుతుంది.

ఉచ్చంలో దివశక్తి, నీచంలో 'దుష్టశక్తులు'నిత్యం సంచరిస్తుండటం, ఉచ్చంలో ప్రకృతి అమృతశక్తి, నీచంలో 'విషశక్తి' ఉండటం ఇందుకు కారణం. 'ఉచ్చం' పాటించినవారు నవధాన్యాలు భుజించిన వారిలా ఆరోగ్యంగా వుంటే, 'నీచం' పాటించిన వారు మొలకెత్తె 'దొన్నలు' తిన్నవారిలా అనారోగ్యం పాలవుతారు.

యమునాతీరే

5వ పేజీ తరువాయి

అనంతరం వీరారెడ్డి సేవలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చిక్కాల రామచంద్ర రావు, ఇళ్లమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ప్రస్తుతించారు. సభ రెండు నిమిషాలు మౌనం పాటించాక నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి చర్చను ప్రారంభించారు. మూడు నెలలకొకసారి జిల్లా అభివృద్ధి సమీక్షా సంఘం సమావేశం పెడతా నన్నారు కానిపెట్టలేదు. సమావేశంలో సంపూర్ణంగా చర్చించాల్సిన సమస్యలు చాలా వున్నాయి. కాని ఈ రోజే ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు సమావేశం పెట్టడం అన్యాయమన్నారు. ఈ సమావేశాన్ని వాయిదా వేస్తానని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రకటించే వరకు సభలో నిలబడి నిరసన తెలుపుతానన్నారు. ఈ దశలో ఒంగోలు ఎమ్పీ కరణం బలరాం జోక్యం చేసుకొని వివేకానందరెడ్డి చిన్నప్పుడు క్లాసులకు సరిగ్గా వెళ్లక, ఉపాధ్యాయుడు క్లాసుల్లో నిలబెట్టేవారేమోనని చమత్కరించారు. దీనికి ప్రతిగా వివేకా నేను అసలు బడికే వెళ్లేవాణ్ని కాదు, సరిగ్గా వెళ్లి బాగా చదువుకొని ఉంటే ఉద్యోగం చేసుకొనే వాణ్ని; రాజకీయాల్లోకి ఎందుకు వచ్చే వాడినన్నారు. మిగతా ఎమ్మెల్యేలు కూడా ఐటిటి సమావేశాన్ని విడిగా పెట్టమని కోరడంలో ఇన్‌ఛార్జ్‌మంత్రి ఈ సమావేశం 29తేది జరుగుతుందని ప్రకటించారు.

అనంతరం ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభమయ్యింది. జిల్లాలో మెదడు వాపు వ్యాధి వచ్చినా జిల్లా అధికారులు తగిన విధంగా స్పందించలేదని నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ఆరోపించారు. వైద్య, ఆరోగ్యశాఖ చేపట్టిన చర్యల వల్ల పందులు, దోమలు కూడా చావలే దన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకొంటే తిరిగి గర్భాలు వస్తున్నాయని వైద్య ఆరోగ్య శాఖను ఎమ్మెల్యే తూర్పారపట్టారు. తాను వెంకటగిరి మండలం బుక్కాపురంలో ట్రాన్స్‌ఫారమ్ ఏర్పాటు చేయమని రెండేళ్లుగా అడుగుతున్నా అధికారులు పట్టించుకోక పోవడాన్ని ఆత్మకూరు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య సభలో ప్రస్తావించారు. మెటీరియల్ లేక ఈ పని చేయించలేక పోతున్నట్లు డిఇ ఎ.ఇ. ఒకరు సమాధానం చెప్పగా, సహకార మంత్రి కూడా అయిన చిక్కాల రామ చంద్రరావు ఆయన్ను మందలిస్తూ పది రోజుల్లో ఈ పని చేయించి తనకు తెలియజేయమన్నారు. పర్యావరణ బోర్డు డిఆర్‌డిఏ సమావేశం పెట్టకపోవడాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి తప్పుపట్టారు. నెల్లూరు నవలాకుల తోటలో ఎస్.ఎల్.ఎస్. ప్రైవేట్ లిమిటెడ్ ప్లాంట్ నిర్మాణం కోసం ఈ ప్రాంతంలో కొత్తగా ఇళ్లు కట్టకూడదని జిల్లా కలెక్టర్ జి.పి. ఇవ్వడాన్ని చంద్ర మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ వ్యవహారాన్ని పునఃసమీక్షిస్తానని కలెక్టర్ సభలో హామీ ఇచ్చారు. జిల్లా ప్లానింగ్ కార్యాలయంలో సరైన ప్లానింగ్ లేక పోవడం వల్ల ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో కాలం తీరాక పనులు చేస్తున్నట్లు ఆరోపిస్తూ, ఈ విధానాన్ని మార్చుకోవాలని చంద్రమోహన్‌రెడ్డి సలహా యిచ్చారు. అజెండాలోని కరవు సమస్యపై చర్చ ప్రారంభంకాగానే తన నియోజక వర్గానికి కరవు నిధుల్లో ఇచ్చిన బోర్లు ఇంకా మంజూరు కాలేదని వెంకటగిరి ఎమ్మెల్యే రాజ్యలక్ష్మమ్మ ప్రశ్నించారు. డబ్బులు లేక పోవడం వల్ల పనులు పెండింగ్‌లో వున్నాయని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి వివరణ ఇచ్చారు. చర్చలో కలెక్టర్ జోక్యం చేసుకొంటూ నిధులు లేవని ఎవరు చెప్పారు. మీరు బోర్ల వ్యవహారమై ఎప్పుడైనా కలెక్టరేట్‌లో సంప్రదించారా అని ప్రశ్నించారు. మీ డిపార్టుమెంటులో ఏం జరుగుతుందో తెలియదు; వాస్తవాలు తెలియచేయకుంటే పరిస్థితులు ఎలా చక్కబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు బుజబుజ్జమ్మతోట మంచినీటి పథకానికి కరవు నిధుల్లో 27లక్షలు మంజూరు చేశారని, పథకాన్ని పూర్తిచేసి విద్యుత్ కనెక్షన్ ఇవ్వక పోవడాన్ని వివేకానందరెడ్డి సభలో ప్రస్తావించారు. ఈ వ్యవహారంలో సెట్టం చుకొన్న విద్యుత్‌శాఖ ఎస్‌ఇ, మునిసిపల్ కమీషనర్‌ను, పబ్లిక్‌హెల్త్ శాఖ అధికారులను ఇన్‌ఛార్జ్‌మంత్రి మందలించి వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వమన్నారు. జిల్లా ఇంకా కరవు నుంచి బయట పడలేదని, జిల్లా వాసులు పనుల కోసం వలస వెళ్తున్నారని రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కరవు పరిస్థితుల పరిశీల నకు ఒక కమిటీని వేయమని ఆయన కోరారు.

చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కరవు పరిస్థితుల వల్ల 70వేల 569 హెక్టార్లలో వరినాట్లు వేయలేదన్నారు. జిల్లాకు ఐఎఎస్ నిధులు ఎంత విడుదల అయ్యాయో అధికారులు రాచడాన్ని తప్పు పట్టారు. గత ఏడాది సెవిడి గ్రాప్ నిధులు ఇంకా రాకపోవడానికి ఆత్మకూరు ఎమ్మెల్యే కృష్ణయ్య సభ దృష్టికి తీసుకొచ్చారు. ఉదయగిరిలో దారుణ కరవు పరిస్థితులున్నట్లు ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి చెప్పారు.

ఎమ్పీ నిధుల దుర్వినియోగంలో తన పాత్రపై ఒక పత్రికలో వార్త వచ్చిందని, దాన్ని వ్రాయించిన వ్యక్తి ఎవరో తనకు తెలుసని ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. దీనిపై తాను ఎటువంటి దర్యాప్తుకైనా సిద్ధమన్నారు. ఈ వ్యవహారంలో తనను ప్రసన్న అపార్థం చేసుకొంటున్నారని వివేకానందరెడ్డి వివరణ ఇచ్చారు. ఒంగోలు ఎమ్పీ కరణం బలరాం తాను వ్రాస్తున్న ఉత్తరాలకు జిల్లా అధికార్లు బదులు చెప్పక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు ఎమ్పీ డాక్టర్ వుక్కాల రాజేశ్వరమ్మ మాత్రం సమావేశంలో మౌనవ్రతమే పాటించారు. కావలి ఎమ్మెల్యే వేణుగోపాలరెడ్డి మినహా మిగతా నియోజక వర్గాల శాసనసభ్యులు సమీక్ష సంఘ సమావేశానికి హాజరయ్యారు.

నెల్లూరీయుడు, జిల్లా కుటుంబీకుడు తె.ఎస్. రెడ్డి కర్ణాటక రాష్ట్రానికంతటికీ ఉత్తమ ఆదాయపన్ను చెల్లింపుదారుగా గుర్తింపు పొందారు. 21వ తేది బెంగుళూరులో ఆ "సమ్మాన్ అవార్డు" అందుకొంటున్న దృశ్యమిది.

పోతురాజులు

5వ పేజీ తరువాయి

క్యాజువల్ ఉద్యోగులు లబోదిబో మంటున్నారు.

హృద్రోగుల సలహా శిబిరం

కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 22తేది హృద్రోగుల సలహా శిబిరాన్ని నిర్వహించింది. నెల్లూరు బొల్లినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చెందిన హృద్రోగ నిపుణులు ఎస్. శ్రీనివాసరావు, శరత్‌లు బైపాస్ సర్జరీ చేయించుకున్న వ్యక్తులను పరీక్షించి సలహా యిచ్చారు. మాజీమంత్రి కలికి యానాదిరెడ్డి కూడా ఈ శిబిరానికి హాజరయ్యారు. డాక్టర్ ఏ. వెంకటాచారయ్య స్వగృహంలో ఈ సలహా శిబిరం జరిగింది. ఏర్పాట్లను ఐఎంఏ కావలి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, నిరంజన్‌లు పర్యవేక్షించారు.

'భయ్యా'తో రంకు బంధమా? హవ్వ!

నిజజీవితంతో ఎన్నో చేదు అనుభవాలను చవి చూసింది. వాలా వాలా చేదు గుళికల్ని దిగమింగిన నీలకంఠి శిల్పాశెట్టి. అక్షయ్‌కుమార్ ఆమెతో పెళ్లాపల్లాలేనుకొని తిరిగి చివరికి సల్మాన్‌ఖాన్‌కు ఫోన్‌చేసి ప్రతిమలాడితే అతను శిల్పా మీద జాలితో 'ఐప్రెజెంట్' సినిమాలో తన ప్రక్కన వేషమిప్పించాడు. దీంతో అందరూ సల్మాన్ కూడా ఐశ్వర్య రాయ్ ప్లేటు ఫిరాయించి శిల్పాశెట్టివైపు ప్రేమాయణమంటే ఎలా గండి

ముక్కున వేలేసుకున్న హీరోయిన్ శిల్పాశెట్టి

బ్యాంకిల్ అన్నా మాటలో తాళి వేస్తున్నాడనేది ఆమె భరించలేక పోతుంది. ఈ బాధను తట్టుకోవాలని నాలుగు సినిమాల్లో నటిద్దామంటే వేషాలు రావడం లేదు. చివరికి హీరో మొగ్గాడన్న వదంతులు విస్తృతంగా వ్యాపించాయి. దీనిపై శిల్పా వివరణ ఇస్తూ 'నిజమే సల్మా భయ్యా నాకు వేషం ఇప్పించాడు. కాదనలేదే! కాని ఇప్పించిందెవరు? భయ్యా; భయ్యాతోనే

దీప్తిని దువ్వుతున్న మోహన్‌బాబు

కలెక్టర్ గారు, యమజాతకుడు, హీరో మోహన్‌బాబు సొంత సినిమాలు. ఈ సినిమాల్లో హీరోయిన్ సాక్షిశివా నందను విపరీతంగా ఎక్స్‌పోజ్ చేశారు. తదుపరి కాల్షీట్స్ అడ్జస్ట్‌మెంట్ వ్యవహారమై సాక్షిశివానంద్ - మోహన్ బాబు పత్రికలకు ఎక్కారు. అటువంటి మోహన్ బాబు ఇప్పుడు దీప్తి భట్నాగర్‌ను పొగడ్తలతో ముంచెత్తుతున్నాడు.

తరువాయి 11వ పేజీలో

'శివ' పాత్రలో జీవించాలనే 'చిరు'యావ

పార్వతీ పరమేశ్వరులు, ఆపద్బాంధవుడు, మంజునాథ చిత్రాల్లో చిరంజీవి శివుని పాత్రలో కనిపించారు. మొదటి రెండు చిత్రాలు సాంఘిక చిత్రాలు. ఒకరకంగా చెప్పాలంటే మేకప్ టెస్ట్ కోసం చిరంజీవి ఈ చిత్రాల్లో ఈ పాత్రలో కనిపించాడనవచ్చు. కాని మంజునాథలో శివునిగా టైటిల్‌రోల్ పోషిస్తున్నాడు. ఆపద్బాంధవుడులో శివుని గెటప్‌కు వచ్చిన పట్టింపే 'మంజునాథ'లో శివుడుగా ఫుల్‌ప్లెడ్జ్ కేరక్టర్ వేయడంలోని అంతర్యాన్ని అర్థం చేసుకోవచ్చు. చిరంజీవి సోషల్ కారక్టర్స్ ఎగ్జాస్ట్ అయ్యాయి. ఎంత చేసినా - ఏం చేసినా తన గత చిత్రాలతో ఆయన తాజా చిత్రాలను పోల్చవలసి వస్తుంది. ప్రేక్షకులకు కొంత వెరైటీ కావాలి. ఆ ప్రయత్నంలో భాగంగా శ్యాంప్రసాద్‌రెడ్డి గ్రాఫిక్‌లో అంజి చేస్తున్నారు. ఆజా ఇంగ్లీషు సినిమా అర్ధాంతరంగా ఆగిపోయింది. చిరంజీవి మీద బ్యాంక్ చేసి ఆ సినిమాను జిల్లాల వారీగా తీసుకొన్నవారు చిరంజీవి రెగ్యులర్ బయర్స్ దుస్థితి చెప్పనలవికాదు. ఈ నేపథ్యంలో 'మంజునాథ' ప్రారంభమయ్యింది. ఈ సినిమాకు దర్శకుడు

హైదరాబాదు సినిమా వార్తలు

రాఘవేంద్రరావు. ఆయన 'అన్నమయ్య'ను అద్భుతంగా రూపొందించి హీరో నాగార్జునకు గొప్ప భవిష్యత్తు ఇచ్చారు. పౌరాణిక పాత్రలో ఎన్టీఆర్ మినహా మరెవరూ రాణించలేరు అన్న అభిప్రాయం పరిశ్రమలో వుంది. రాముడు, కృష్ణుడుగా చిరస్మరణీయుడైన ఎన్టీఆర్ పలి శివునిగా వర్ధిల్లాలనేది చిరంజీవి ప్రయత్నం. ఏది ఏమైనా పౌరాణిక పాత్రలలో తనకంటూ ఒక స్లాట్ క్రియేట్ చేసుకోవడానికి చిరంజీవి 'శివుని' పాత్రను ఎంపిక చేసుకొన్నాడనాలి.

ఆత్రేయ అద్భుత పాటల రచయిత

పాటలను చక్కగా చిత్రీకరించే దర్శకుడు కె.రాఘవేంద్రరావుకు, ఆత్రేయ గారి పాటలంటే ఇష్టమట. దీని గూర్చి వివరిస్తూ తోడికోడళ్లు సినిమాలో 'కారులో షికారు వెళ్లే పాలబుగ్గల పసిడిదానా' పాటలో ఆత్రేయ మనసుల్ని కదిపే సెంటిమెంట్‌తో పాటు తాత్వికత, అభ్యుదయాన్ని సమన్వయం చేశారు. జీవితమనే పాలసముద్రాన్ని మనసనే మందరగిరితో తానే ఆదిశేషుడై మథించారు కాబట్టే ఆత్రేయ మాటలకు, పాటలకు అమృతస్పర్శ సోకిందన్నారు.

సకుటుంబ సపరివార సమేతం 'దరిద్రం'

"సకుటుంబ సపరివార సమేతం" సినిమా తాలూకు కథ రెండు కుటుంబాలకు సంబంధించింది. రెండు కుటుంబాల అనుబంధం, ఆప్యాయతలు కథలో అంతర్లీనంగా కనిపిస్తాయి. ఒక ఉమ్మడి కుటుంబానికి ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వరరావు పెద్ద తలగా వుంటాడు. ఆ కుటుంబంలోని సభ్యులది తలా ఒక దారిగా వుంటుంది. కొంత మంది తప్పుదారి పట్టావుంటారు. ఆ కుటుంబ పెద్ద తల, కుటుంబ సభ్యులకంతా ఎవరికి ఎలా, ఏమి చెప్పాలో అలా చెప్పి వారిని మంచి మార్గం పట్టిస్తాడు. పిల్లలకు మంచి సంబంధాలు చూసి వారిని ఒక ఇంటి వాళ్లను చేసే ప్రయత్నాలు కూడా చేస్తాడు.

ఇక రెండో కుటుంబానికి కోట శ్రీనివాసరావు పెద్ద దిక్కుగా వుంటారు. ఆ కుటుంబంలోనూ ప్రేమానురాగాలు పెరగేందుకు కృషి జరుగుతుంది. "ఎవరి ఇంటి ముందు వారు దీపం వెలిగించుకో గలిగితే వారి ఇంట్లో చీకటే కాదు ప్రపంచాన్ని ఆవరించి వున్న చీకట్లను కూడా తరిమి వేయవచ్చు. ఎవరి ఇంట్లో వారు సుఖశాంతులను నెలకొల్పుకోగలిగితే మొత్తం ప్రపంచాన్ని ఆనందసాగరంలో తేలి ఆడించవచ్చు" ఈ సందేశాన్ని ఈ సినిమా ద్వారా అందరికీ తెలియ పరచాలనే ఛాయలు సూచాయగా కనిపిస్తాయి. సందేశం కొత్తదేమీ కాదు.

కథ అస్తవ్యస్తంగా వుంది. కథనంలో చాలా అవకతవకలున్నాయి. కథలో కుదిర్చిన సన్నివేశాలతో పాత్రలు సరిగా ఇమడలేదు. దానికి కారణం పాత్రల స్వభావాలను సంపూర్ణంగా,

చిత్రసమీక్ష

*** * ***

గ్రిద్దలూరు గోపాలరావు

సంతృప్తికరంగా చిత్రీకరించలేకపోవటం. పాత్రల ప్రాధాన్యత ఎక్కడా చక్కగా స్పష్టంగా రూపుదాల్చక పోవటం. అందువల్ల పాత్రల ప్రవర్తన చిరాకు పుట్టిస్తుంది. ప్రేమజంటగా శ్రీకాంత్, జయలక్ష్మి నటించారు. వీరి ప్రేమ కలాపాలకు రెండు కుటుంబాల పెద్దలు స్పందించిన విధానం చప్పగా వుంది. ప్రేమ సన్నివేశాలు రసహీనమై రక్తి కట్టలేదు. మంచి హాస్యనటులు బ్రహ్మానందం, మల్లికార్జునరావు, యం.యస్. నారాయణ, యల్.బి.శ్రీరాం, వైవిజయలు వున్నా ఎక్కడా ఆనందం వెల్లి విరియలేదు.

తన చిత్రాలన్నిటికి మామూలుగా కథ, స్క్రీన్‌ప్లే వ్రాసి సంగీతం కూర్చి, దర్శకత్వం వహించినట్టి యస్.వి.కృష్ణారెడ్డి తన బహుముఖ ప్రజ్ఞ ప్రదర్శించుకునేందుకు ఈ చిత్రానికి వాటన్నిటిని తానే అమర్చాడు. ఎందులోనూ అతని ప్రజ్ఞ కనిపించదు. ప్రతి అంశంలోనూ తన సత్తాను, స్థాయిని నిరూపించుకోవాలన్న ప్రయత్నం వ్యర్థమైంది. అన్ని విషయాలు ముఖం మొత్తుతాయి. సాంకేతికపరంగా దేన్నీ ప్రత్యేకించి చెప్పుకునేందుకు వీలు కలుగదు. సుద్దాల అశోక్‌తేజ వ్రాసిన పాటల్లో భావార్ద్రతను సంగీతం చెడగొట్టింది. ముఖ్యనటీనటుల మీద చిత్రీకరించిన పాట పరవాలేదు. సత్యమూర్తి మాటల్లో సత్తా లోపించింది. శరత్ కెమెరా బాగుంది. సినిమా లక్షణాలన్నీ అస్తవ్యస్తంగా వున్నాయి. ఎక్కడా పట్టులేదు.

తన శక్తినంతా తాను నటించే పాత్రకు అంకితమిచ్చి ఆ పాత్రను

తరువాయి 11వ పేజీలో

తొండవీటి సింహాసనం చిత్రంలో దీప్తి భట్నాగర్.

నత్తి నాలుగందాల మేలు

ప్రస్తుతం బాలీవుడ్‌లో తిరుగులేని హీరో, గతవారంలోనే ఓ ఇంటి వాడైన హృతిక్ రోషన్ చిన్న తనంలో నత్తితో సతమతమయ్యేవాడు. అయితే ఆత్మస్థైర్యం భావంతో కుంచించుక పోక సైకియాట్రిస్ట్ సహాయంతో ఆ లోపాన్ని

నటుల స్వ'గతం'

సరిదిద్దుకున్నాడు. తెలుగు హీరోలలో 'ఆలీ'కి నత్తి సమస్య వుంది. కాని ఈ సమస్యను మేనరిజమ్‌గా మార్చుకొని రాణిస్తున్నాడు. మహానటుడు అల్లు రామలింగయ్యకు జ్ఞాపకశక్తి తక్కువ. మహామహుల కాంబినేషన్‌లో అగ్ర దర్శకుల నేతృత్వంలో సుదీర్ఘమైన సంభాషణలు చెబుతున్నప్పుడు 'అల్లు' వంతు వచ్చేసరికి 'రీటేక్' పడేది. దీనికి పరిష్కారంగా సగం డైలాగ్ చెప్పేసి తన మేనరిజమ్‌గా ఏదో నములుతూ చేతులూపుతూ చెప్పవలసిన డైలాగ్ సారాంశాన్ని ప్రేక్షకులకు అందిస్తుంటారు.

ఏ గాడ్‌ఫాదర్‌లేని ఏకైక హీరో : శివాజీ

తెలుగు సినీపరిశ్రమలో కొత్తవారితో లో బడ్జెట్ చిత్రాలు దాదాపు 30 ప్రారంభం కావడానికి ముఖ్యకారణం చిత్రం. బ్యాచిలర్స్, కాలేజి చిత్రాలు విజయవంతం కావడమేననాలి. ఈ

తరువాయి 11వ పేజీలో

వారఫలాలు

30-12-2000 శని నుంచి 5-1-2001 శుక్ర వరకు వృషభంలో వక్ర గురు, శని; మిధునంలో రాహువు; తులలో కుజ; ధనుస్సులో రవి, బుధ, కేతువులు; కుంభంలో శుక్రుడు; మకర, కుంభ, మీన, మేషాలలో చంద్రుడు.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం)

వారాంతంలో కొద్ది అనారోగ్యం. చిన్న చిన్న తగాదాలు. అభిప్రాయ భేదాలు వస్తాయి. ఈ రాశి వారికి ఆదాయం తగినంత ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఇంటి రిపేర్లు, వాహన రిపేర్లు రావచ్చును. సాంకేతిక వర్గాల వారికి, వ్యాపార వర్గాల వారికి ఆదాయం పెరుగుదలకు అవకాశాలు వస్తాయి. విద్యాప్రగతి బాగుంటుంది. ఉద్యోగులకు బాధ్యతల భారం పెరిగినా అధికారులతో మైత్రి, సహకారాలకు లోటుండదు.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు)

కుటుంబ సభ్యులకు, మీకు ఆరోగ్యలోపం ఉంటుంది. అనుకున్న పనులు సరిగా జరుగుతాయి. అయితే కొందరి సహకారం మాత్రం సరిగా ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలుంటాయి. దూర ప్రయాణాలుంటాయి. ఉద్యోగబాధ్యతా భారం ఎక్కువగా వున్నా ఉద్యోగులకు అధికారుల అనుకూలత, సఖ్యత బాగుంది. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది.

మిధునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

పనులన్నీ టెన్షన్‌గా ఉంటాయి. పనులు జరుపుకొనడానికి, వెచ్చించడానికి ఖర్చులు పెరుగుతాయి. వ్యాపార రంగాల వారికి, ఉద్యోగులకు ఆదాయం బాగుంది. పెట్టుబడి వర్గాలకు, వ్యవసాయదారులకు ఇబ్బందులుంటాయి. చిరకాల సమస్యలు పరిష్కారానికి వస్తాయి. ఆరోగ్యం మాత్రం జాగ్రత్త. ఉద్యోగులకు మంచి గుర్తింపు, గౌరవాలుంటాయి. విద్యాప్రగతి సామాన్యంగా ఉంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష)

ఉద్యోగ వర్గాలకు పనిభారంతో పాటు, అధికారుల వల్ల సమస్యలు రావచ్చును. బంధుమిత్రుల అనారోగ్య వార్తలు వింటారు. వృత్తి, వ్యాపార రంగాలలో ఆశించిన ఆదాయం రాదు. వ్యవసాయదారులు నష్టపడతారు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చును. కుటుంబ సభ్యులకు అనారోగ్యం. ఆర్థిక లావాదేవీలు గమనించుకొని జరపాలి. విద్యాప్రగతి బాగుంటుంది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఆరోగ్య లోపం బాధిస్తుంది. ఉద్యోగ నిర్వహణలో మంచి గుర్తింపు, ప్రోత్సాహం వుంటుంది. వృత్తి, వ్యాపార, ఉద్యోగ రంగాలలో ఆదాయం బాగుంటుంది. వ్యవసాయదారులకు ప్రభుత్వ సహకారం లభిస్తుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. ఆర్థికాభివృద్ధికి, వ్యాపార వృద్ధికి మంచి అవకాశాలు రాగలవు. ఋణాలు పరిష్కారానికి వస్తాయి. రాజకీయ పలుకుబడి పెరుగుతుంది. దైవ కార్యాలలో పాల్గొంటారు. పిల్లల ఖర్చులు పెరిగిపోతాయి. బంధువుల రాకపోకలుంటాయి.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు; హస్త, చిత్త 1,2 పాదాలు)

ఈ రాశి వారికి ఆర్థికంగా బాగుంటుంది. వ్యాపార పెట్టుబడి రంగాలలో అవకాశాలు బాగుంటాయి. శ్వాసకోశ రుగ్మతలు, గృహ, వాహన రిపేర్లు జరుగవచ్చును. ఆరోగ్యం కాపాడుకోవాలి. విద్యార్థులకు విద్యాప్రగతి బాగుంటుంది.

పంచాంగం

తేది 1 ఆంగ్లసంవత్సరాది.

డిశంబరు తిథులు

పుష్యశుద్ధ

తేది 30 శని పంచమి పూర్తిగ

తేది 31 ఆది పంచమి ఉ7.55గం.వ

జనవరి తిథులు

తేది 1 సోమ షష్ఠి ఉ8.50గం.వ

తేది 2 మంగళ సప్తమి ఉ10.00గం.వ

తేది 3 బుధ అష్టమి ఉ10.40గం.వ

తేది 4 గురు నవమి ఉ10.42 గం.వ

తేది 5 శుక్ర దశమి ఉ10.20 గం.వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.

కుటుంబ వ్యవహారాలలో విభేదాలుండి పరుకుంటాయి. బంధువుల రాకపోకలు, దైవ కార్యాలలో పాల్గొనడం, ప్రయాణాలు జరుగగలవు. ఉద్యోగులకు బాధ్యతల బరువు పెరుగుతుంది. రాజకీయ వర్గాలకు చేతినిండా పని.

తుల

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు)

నిలబడిపోయిన పనులు కొనసాగుతాయి. వారం మధ్యలో మీకు అనారోగ్య బాధలుండవచ్చును. వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాలలో ఆదాయం సామాన్యంగా ఉంటుంది. భూమి, వస్తు, వాహనాల క్రయవిక్రయాలలో ఆదాయం లభిస్తుంది. రాజకీయవర్గాలకు మంచి అవకాశాలు పలుకుబడి ఉంటుంది. రాజకీయ, సాంకేతిక రంగాల వారికి ప్రశంసలు, పలుకుబడి ఉంటుంది. కొన్ని విషయాలలో కఠినంగా ప్రవర్తిస్తారు.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

తాత్కాలికంగా ఖర్చులు పెరిగి అప్పులు చేయవలసి రావచ్చును. ఈ రాశి వారికి ఆదాయం సామాన్యంగా ఉంటుంది. సంపాదన పెంచుకోవాలనే ఆలోచనలున్నా అవకాశాలు దొరకవు. అధికారుల వేధింపులుండకుండా జాగ్రత్తపడండి. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు తప్పవు. విద్యార్థులకు ప్రగతి బాగుంటుంది. బంధువుల రాకపోకలుంటాయి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

వచ్చిన ఆదాయం వచ్చినట్లే ఖర్చు అవుతుంటుంది. ఆరోగ్య లోపం ఉంటుంది జాగ్రత్త. కుటుంబ సభ్యులతో విభేదిస్తారు. అనవసర ఖర్చులుంటాయి. మీ ప్రయత్నాలు ఏ పనిలోనూ సరిగా జరుగవు. విద్యార్థులకు ఉత్సాహం తగ్గుతుంది. ఉద్యోగులు బాధ్యతలలో చిక్కుకుంటారు. వ్యాపార, సాంస్కృతిక రంగాలలో కొత్త ప్రయత్నాలు చేస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. వారం మధ్యలో ఆకస్మిక ప్రయాణాలుంటాయి. కొత్త వస్తువులు కొనడం, ప్రముఖుల పరిచయాలుంటాయి. అధికారులు మార్పులు, చేర్పులు చేపడతారు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1,2 పాదాలు)

వ్యాపార వర్గాలకు ఆర్థిక చిక్కులు వస్తాయి. అధికారుల వల్ల సమస్యలుంటాయి. వ్యవసాయ వర్గాలలో ఆర్థికమాంద్యం ఉంటుంది. అనుకున్న పనులు సక్రమంగా జరుపలేక ఆందోళన చెందుతారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరిగి అధికారుల వల్ల ఒత్తిడి పెరుగుతుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. విద్యార్థులకు కృషి బాగుంటుంది.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

వారం ప్రారంభంలో ఖర్చులు బాగుంటాయి. వృత్తి, వ్యాపార, ఉద్యోగ వర్గాలకు ఆదాయం సామాన్యంగా ఉంటుంది. పిల్లలకు అనారోగ్య బాధలుండవచ్చును. బంధుమిత్రుల వల్ల ధన, వస్తు రాబడి ఉంటుంది. గౌరవ ప్రతిష్ఠలు బాగుంటాయి.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

భార్యాబిడ్డలకు ఆరోగ్య లోపం. అనారోగ్య కారణంగా ఖర్చులు పెరగడం, వస్తు నష్టం జరుగుతుంది. రాజకీయ ప్రాబల్యం పెరుగుతుంది. ఆదాయలోపం జరుగదు. పనులు సరిగా జరుగక టెన్షన్ ఉంటుంది. వాహన రిపేర్లు, శరీరానికి గాయాలు కలుగవచ్చును. అధికారపరమైన పనుల ఒత్తిడి పెరుగుతుంది.

జనవాణి

3వ పేజీ తరువాత

రైతులను నిర్లక్ష్యం చేయడం తగదు. అతివృష్టి, అనావృష్టి సంగతి అలావుంచి మన ప్రభుత్వాలు అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాల వల్లే రైతులు కోలుకోలేని స్థితికి చేరుకొంటున్నారు. మధ్యదళారులు, మిల్లర్లు కోట్లు గడిస్తుంటే రైతు మాత్రం చింకి పాత బతుకుతోనే కాలం వెళ్లదీయవలసి వస్తుంది. నిజానికి రైతును మనం నిర్లక్ష్యం చేయడమంటే మన ఉనికిని మనం నిర్లక్ష్యం చేయడమే. అప్పుల బాధలు తాళలేక, పండిన పంటకు గిట్టుబాటు ధరరాక పంట చేలకు వాడవలసిన పురుగు మందులను రైతు తానే తాగి చెలువనా మన్నై పోతుంటే రైతన్న శాపం ఈ దేశానికి తగలకుండా పోతుందా?

గోడవలూరు పి.వెంకయ్య

కాల్పుల విరమణతో సత్ఫలితాలు

23 వేర్పాటువాద పక్షాలకు నాయకత్వం వహిస్తున్న హురియత్ కాన్ఫరెన్స్, కాశ్మీర్ సమస్య పరిష్కార విషయంలో చర్చలకు రావడం స్వాగతించాల్సిన విషయం. ప్రభుత్వం ప్రకటించిన కాల్పుల విరమణ పొడిగింపును అభినందించడం మంచి పరిణామం. ప్రకటనల ద్వారా కాల్పుల విరమణ ప్రకటించినప్పటికీ వాస్తవ పరిస్థితి, కాశ్మీర్ లోయలో తీవ్రవాదులు కాల్పుల విరమణ పాటిస్తున్న జాడ మాత్రం లేదు. కాల్పుల విరమణ ప్రకటించిన అనంతరం కూడా తీవ్రవాదుల కాల్పులతో మరణించిన వారున్నారు. తీవ్రవాద పక్షాలు కాల్పుల విరమణను సీరియస్‌గా తీసుకొన్నట్లు లేదు. కనుక కాశ్మీర్ విషయంలో ప్రభుత్వం జాగ్రత్తగా అడుగువేయాలి. వేర్పాటువాద పక్షాలను విశ్వాసంలోకి తీసుకొని వారితో చర్చలు జరపడం ద్వారా తీవ్రవాద పక్షాలను ఏకాకులను చేయడం మంచి వ్యూహమే.

నెల్లూరు డి.సుధాకరరావు

ఎన్నికల కోసం ఎత్తులకు పైఎత్తులు

ఉత్తరప్రదేశ్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని రాజకీయ పక్షాలు రకరకాల ఎత్తులు వేస్తున్నాయి. బిజెపి సెక్యులరిజం ముసుగు తొలగించి అయోధ్య పథకాన్ని మళ్లీ చేపట్టనుంది. ప్రతిపక్షాలు అయోధ్య వివాదాన్ని వాడుకోవాలని చూస్తున్నాయి. అయోధ్య వివాదంలో ఛార్జిషీటు దాఖలైన ఎల్.కె. అద్వానీ, మురళీమనోహర్‌జోషి, ఉమా భారతిలు ఏంతోకాలంగా క్యాబినెట్ మంత్రులుగా కొనసాగుతున్నారు. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు ప్రమాణ స్వీకార దినమునుండే అభ్యంతరం పెట్టి వుండాల్సింది ఇప్పుడు అనవసర యాగీ చేస్తున్నాయి. మన రాజకీయ పక్షాలకు సామాన్య ప్రజల అవసరాలు, సమస్యల కన్నా ఎన్నికలు రాజకీయాల మీదే దృష్టి ఎక్కువ.

నెల్లూరు జి.సుదర్శనరావు

అవినీతి-నీ అంతం ఎప్పుడు?

భారతదేశంలో అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. రాజకీయ నాయకులు, అధికారులు ఎవరి చేతికి చిక్కినంత వారు దోచుక తింటున్నారు. రాజకీయ నాయకులకు కోర్టు శిక్షలు ఖరారయ్యే సమయంలో న్యాయవ్యవస్థపై వత్తిడి తేవడం వల్ల శిక్షలు తప్పిపోతున్నాయి. ఆటీవల క్రికెటర్లు దేశద్రోహానికి పాల్పడి కోట్లు సంపాదించారు. వారిని కేవలం క్రికెట్ ఆట నుంచి బహిష్కరించి వదిలిపెట్టుకొన్నారు. రాష్ట్రమంత్రులు, కొందరు అవినీతిపరులుగా వున్నారని వారు తమ తీరణి మార్చుకోవాలని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారు. రాజకీయ నాయకుల అవినీతిపైన ప్రయాణించబట్టి తాము కూడా అలాగే నడుస్తున్నామని ఎన్జీఓ నాయకులు బహిరంగంగా ప్రకటించే స్థాయికి ఎదిగారు. దేశంలో అవినీతి అంతానికన్నా అవినీతి బలపడటానికే ఎక్కువ సహాయం అందుతున్నట్లుంది.

గోపవరపు కె.రామకృష్ణప్రసాద్

చిన్న పనులు కూడా చేయలేని మునిసిపాలిటి

నెల్లూరు మునిసిపాలిటీ దిష్టి బొమ్మలా తయారయ్యింది. ఖర్చులేని పనులు కూడా చేసే ఓపిక పాలకులకు, అధికారులకు లేకుండా పోయింది. రామ్మూర్తినగర్, శ్రీనివాస అగ్రహారంలోని అన్ని రోడ్లలో సైడ్ డ్రైన్లు లేవు. డ్రైన్లు వున్నచోట వీటిని శుభ్రపర్చేవారు లేరు. అందువల్ల చెత్తాచెదారం పేరుకపోయి దోమల బెడద తీవ్రంగా వుంది. పన్నులు మాత్రం గొంతు మీద కత్తిపెట్టి వసూలు చేసే మునిసిపాలిటి ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోక పోతేఎలా?

నెల్లూరు కె.కేశవరావు

క్యాట్‌కార్డ్ తిరుమల బస్సులకు చెల్లదా?

ఆర్టీసీ వారు ప్రజలకు మరింత చేరువ కావాలన్న సదుద్దేశ్యంతో క్యాట్ కార్డు పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం రాష్ట్ర మంతటా ఎంతగానో ప్రజాదరణ పొందింది. కాని విచిత్రమేమిటంటే తిరుపతి నుంచి తిరుమలకు ప్రయాణం చేటప్పుడు ఈ కార్డు చెల్లుబాటు కావడం లేదు. క్యాట్‌కార్డ్ వుందని చెప్పినా సలబడి 20రూపాయలు ఛార్జీ వసూలు చేస్తున్నారు. ఈ విషయమై ఆర్టీసి ఉన్నతాధికారులు విచారణ చేయాల్సి వుంది.

గుంటూరు వి.హెచ్.సురేష్‌బాబు

పొట్టిశ్రీరాములు అర్హుడు కాదా?

ఆటీవల ఢిల్లీలో పార్లమెంట్ స్పీకర్ జిఎంసి. బాలయోగి నేతృత్వంలో జనరల్ పర్పస్ కమిటీ సమావేశం జరిగింది. దీనిలో అల్లూరి సీతారామరాజు, ఎన్టీ రామారావు విగ్రహాలను పార్లమెంటు ఆవరణలో పెట్టేందుకు తీర్మానించారు. తెలుగుజాతి ఖ్యాతి పెంచిన నాయకులను సన్మానించడం సంతోషం. భాషా ప్రయుక్త రాష్ట్రాల కొరకు తొలుత ఉద్యమం ప్రారంభించి, ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములును మరువడం బాధాకరం. స్పీకర్ చొరవతో శ్రీరాములు గారి పోస్టల్ స్టాంపు విడుదలయ్యింది. ఆయనే పార్లమెంటు ఆవరణలో శ్రీరాములు గారి విగ్రహం పెట్టేందుకు కృషి సల్పాలని మనవి.

నెల్లూరు కె.వి.వలమయ్య

50 ఏళ్లక్రితం

3వ పేజీ తరువాత

నున్న ఎక్కడ. భారత స్వాతంత్ర్య సమరంలో విజయదుందుభులు మ్రోయించి పూజ్యబాపూజీకి మంగళ నీరాజనా లిచ్చింది ఈ పుణ్యక్షేత్రమన్నారు.

ప్రజాదర్బార్

4వ పేజీ తరువాయి

ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రస్తుత తరుణంలో ప్రభుత్వం వసూలు చేస్తున్న 10శాతం పన్నును ఉపసంహరించుకోవాలని సోమిరెడ్డి [illegible] కోరారు. సమావేశంలో టిడిపి అధ్యక్షుడు సి.వి.శేషారెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానందరెడ్డి, రామనారాయణరెడ్డి, నేదురుమల్లి పద్మనాభరెడ్డి, శ్రీధరరెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. [illegible] తెలిపింది.

ముస్లింలకు ఈద్గా, షాదీమంజిల్

నెల్లూరు టౌన్‌లోని తూర్పు ప్రాంతంలో వుండే ముస్లిం సోదరులకు ఒకటిన్నర ఎకరాల స్థలంలో ఈద్గా, 15లక్షల రూపాయల వ్యయంతో షాదీ మంజిల్‌ను నిర్మించారు. ఈ ప్రాంతంలో నివసించే ముస్లింలు పండుగ సమయాల్లో [illegible] పెళ్ళిళ్లు చేసుకోవాలంటే [illegible] షాదీమంజిల్‌కు [illegible] ఎక్కువ ఖర్చు [illegible] స్థలం కొంత కాలంగా [illegible] జిల్లా తెలుగుదేశం పార్టీ అడ్‌హాక్ కమిటీ సభ్యుడు ఖాజావలి, ముఖ్యమంత్రి, న్యాయశాఖ మంత్రి [illegible] ప్రభాకరరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆ స్థలాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా చేశారు. వక్ఫ్‌బోర్డు నిధులు మంజూరు చేయించి ఆ స్థలంలో ఈద్గా, షాదీమంజిల్‌ను నిర్మింపజేశారు. రంజాన్ పండుగ రోజు ఇవి ప్రారంభమయ్యాయి.

సేల్స్‌టాక్స్ బార్ అసోసియేషన్

ది నెల్లూరు జిల్లా సేల్స్‌టాక్స్ అసోసియేషన్ సర్వ సభ్యసమావేశం ఓ హోటల్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్ను[illegible]. గౌరవాధ్యక్షునిగా [illegible]; కార్యనిర్వాహక అధ్యక్షునిగా [illegible] నాయుడు; ఉపాధ్యక్షునిగా [illegible] రావు; కార్యదర్శిగా ఎవిఎస్ [illegible], కోశాధికారిగా సి.బి. [illegible]ను ఎన్నుకొన్నారు.

నెల్లూరులో యం.జి.ఆర్ 3వ వర్థంతి

తమిళ ప్రజల జనప్రియుడు, స్వర్గీయ ఎం.జి.రామచంద్రన్ 13వ వర్థంతిని [illegible]లో ఏడిఎంకెను తన [illegible] ఘనంగా [illegible] జరిపారు.

శివాజీ

9వ పేజీ తరువాయి

తెలుగు సినీపరిశ్రమలో కొత్త వారితో లో బడ్జెట్ చిత్రాలు దాదాపుగా 30 ప్రారంభం కావడానికి ముఖ్యకారణం చిత్రం. బ్యాచిలర్స్, కాలేజీ చిత్రాలు విజయవంతం కావడమేననాలి. ఈ మూడు చిత్రాలలో రెండు చిత్రాల్లో హీరో శివాజీ. ఇతను గతంలో నిర్మాత కె.ఎస్.రామారావు టి.వి.స్టూడియో 'సిరి'లో అసిస్టెంట్‌గా జీవితాన్ని ప్రారంభించారు. తదుపరి జెమిని టెలివిజన్‌లో ఎడిటర్‌గా, అదే సంస్థలో ఆఫీసు అసిస్టెంటుగా పనిచేస్తూ తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం ప్రారంభించాడు. దర్శకుడు కె.రాఘవేంద్రరావు 'పరదేశి' సినిమా తీస్తూ కొత్తవారి కోసం అన్వేషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాజీ ఫైనల్స్‌కి వచ్చినా ఫైనల్‌గా ఎంపిక కాలేదు. శివాజీ టాలెంట్‌ను మొదట గుర్తించి మాస్టర్ చిత్రంలో వేషం వేయించిన దర్శకుడు సురేష్‌కృష్ణ నీకు మంచి భవిష్యత్తు వుంది నేనే బిగ్‌బ్రేక్ ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ ఈ లోపే శ్రద్ధాంజలి (1998), ఫిలింనగర్ (1999), బ్యాచిలర్స్, కాలేజ్ (2000) చిత్రాలలో హీరో వేషాలు లభించి వెరు[illegible]

ఆత్మకూరులో జరిగిన ఉచిత భాస్కర వ్యాధి [illegible] ప్రారంభిస్తున్న ఎస్.పి. రమణయ్య, ప్రక్కన బి. ఉదయభాస్కర్ రావు, అర్.పి.ఆర్. మోహనరావు, డా. సుందరరామిరెడ్డి, డా. సత్యనారాయణమూర్తిగారు తదితరులు వున్నారు.

ముందు ఏ దర్శకుడైనా పరీక్షలాంటిది. ఈ పరీక్షలో కృష్ణారెడ్డి దర్శకత్వం [illegible]

రెడ్‌క్రాస్

4వ పేజీ తరువాయి

వున్నారు. రెడ్‌క్రాస్ నేతృత్వంతో పలు కార్యక్రమాలు జరుగు తుండడంతో రక్తనిధి నిర్వాహకుడు జిల్లాగా కాలం వెళ్ళ దీస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో వున్న రోగుల ప్రాణాలు కాపాడే అత్యున్నత ఆశయంతో నెలకొల్పిన రక్తనిధి వ్యవహారాలను జిల్లా కలెక్టర్ అప్పుడప్పుడు మెరుపుదాడుల చేసి పరిశీలించి స్థితిగతులు చక్కదిద్దాల్సి వుంది.

జిల్లావార్తలు

5వ పేజీ తరువాయి

అధికారులు పర్యవేక్షించి తగినవి చేసుకోవాలి.

ఆత్మకూరులో లయన్స్ వైద్యసేవ

లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు వారు ఆత్మకూరులో 24తేది ఉచిత డయాబెటిక్ క్యాంపు నిర్వహించి 185 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు కూడా ఉదారంగా ఇచ్చారు. ఈ క్యాంపును రమణయ్య ప్రారంభించారు. లయన్స్ అధ్యక్షుడు ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్లైర్ డెంటల్ క్లినిక్ నేతృత్వంలో కోవూరులో జరిగిన ఉచిత శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ జి. కిరణ్.

ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, నెల్లూరు మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ పి.ఎస్.ఆర్. మూర్తి, సుందరం, కరుపయ్య, [illegible] తదితరులు పాల్గొన్నారు.

అసహాయులు

4వ పేజీ తరువాయి

పోట్లాడుతూ పోలీసు వ్యవస్థ అంటే అందరికి చిన్న చూపని అది వ్యక్తుల లోపమా? అధికారుల లోపమా? అని దాన్ని అందరూ గుర్తించి పోలీసు వ్యవస్థపై మంచి చూపు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రాజగోపాల్, శ్రీనివాసులురెడ్డి, రెడ్డయ్య, టౌన్ సిఐ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

చిత్రసమీక్ష

9వ పేజీ తరువాయి

రాణింపు కలిగించే ప్రముఖనటుడు అక్కినేని నాగేశ్వరరావుకు ఈ చిత్రంలోని బట్టతల పాత్రలో ఆ అవకాశం చిక్కలేదు. ఇది పిల్లల పాఠ్యపుస్తకాల్లోనూ ఆయన నటనాశక్తిని, గుణగణాలను ప్రశంసించే పాఠ్యాంశంగా చోటు చేసుకున్న ఆ మహానటుడికి సరిపోయే పాత్రను దర్శకుడు ఇవ్వలేక పోయాడు. ఆ నటజాగ్రేసరునితో చిత్రం తియ్యట[illegible]

మోహన్‌బాబు

9వ పేజీ తరువాయి

తదుపరి కార్తీక్స్ అత్యద్భుత వ్యవహారమై సాక్షిశివానంద్ - మోహన్ బాబు పత్రికలకు ఎక్కారు. అటువంటి మోహన్ బాబు ఇప్పుడు దీప్తి భట్నాగర్‌ను పొగడ్తలతో ముంచెత్తుతున్నాడు. మోహన్‌బాబు, దాసరి నారాయణరావు కలిసి నటిస్తున్న 'కొండవీటి సింహాసనం' లో మోహన్‌బాబు సరసన దీప్తిభట్నాగర్ నటిస్తోంది. దీప్తి అంత [illegible] పెద్ద హీరోయిన్ [illegible] నవ్వి నవ్వి [illegible] అందరితో [illegible] పుంటుంది: సోలడెమెయింగ్ నా తదుపరి చిత్రంలో దీప్తి హీరోయిన్ అంటూ పదవిచ్చేశారు మోహన్‌బాబు. మరోవైపు - రాఘవేంద్రరావు దీప్తి భట్నాగర్‌ను 'పెళ్లి సందడి'లో, సురేష్‌కృష్ణ 'ఆటో డ్రైవర్' చిత్రంలోనూ చూపించని ఎత్తు పల్లాలను మోహన్‌బాబు ఎంత రంజుగా చూపించనున్నారో! రాయలసీమ రామన్న చౌదరి విడుదలైన తర్వాత ఆ నట జీవితంలో

తెలిసీ తెలియని వైద్యం బాలిక ప్రాణాలుతీసింది

ఆర్‌ఎంపి డాక్టర్ ఒకరు తెలిసీ తెలియని వైద్యం చేయడం వల్ల 12 సంవత్సరాల బాలిక అన్యాయంగా ప్రాణం కోల్పోయింది. [illegible] చెందిన రమీజా అనే బాలికకు [illegible] జ్వరంగా వుండటంతో ఆ ప్రాంతంలో వుండే ఆర్‌ఎంపి డాక్టర్ వద్దకు బాలిక తల్లిదండ్రులు తీసుకెళ్లారు. అతను తన వద్ద వున్న ఇంజక్షన్ వేయడంతో బాలిక శరీరమంతా పచ్చగా మారిపోయి కుప్పకూలి పోయింది. పెద్దాసుపత్రికి తీసుకొచ్చేలోపుగానే ఆ బాలిక ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. ఈ విషయాన్ని [illegible] పోలీసులకు ఫిర్యాదు [illegible]

Registered : RN 1156 / 57

కరెంట్ నష్టాలు

మొదటి పేజీ తరువాయి

పెంచే ధరలపై ప్రతిపక్షాల ఆందోళనకు ఆగ్రహం చెందడం తప్ప, ధరలు పెంచకుండా విద్యుత్ సంస్థ నష్టాలు తగ్గించుకునే వేరే మార్గాలు వెతికే ఆలోచన చేయడం లేదు ముఖ్యమంత్రి!

ధరలు, పన్నులు పెంచడం కొన్ని కొన్ని సార్లు ప్రభుత్వాలకు తప్పనిసరి పరిస్థితి. కాని ఆ పెంపకానికి ఒక ప్రాతిపదిక వుండాలి. విద్యుత్ సంస్థకు నష్టాలు ఎందుకు వస్తున్నాయి? వాటిని తగ్గించ డానికి ధరలు పెంచడం తప్ప వేరే దారిలేదా? పెంచక తప్పదనుకుంటే ఎంత పెంచాలి? ఎవరికి సంబంధించి పెంచాలి? పెంచిన వాటిని తిరిగి చెల్లించే ఆర్థిక స్తోమత వినియోగదారులలో వుందా? సామాన్యులపై దీని ప్రభావం ఎటువంటి వంటి అంశాలన్నిటినీ సమగ్రంగా అధ్యయనం చేయాలి. కానీ ఇటు చంద్రబాబు, అటు విద్యుత్ సంస్థ అవేవీ చేయడం లేదు. గత మే నెల పెంపకమే సామాన్యులు, మరీ ముఖ్యంగా రైతులు భరించే శక్తి కల్గిలేరని రుజువై పోయింది. గతంలో విద్యుత్ సంస్థ చెప్పిన లెక్కలకు, ఇప్పటి లెక్కలకు పొంతనే లేదు.

పూర్తిస్థాయిలో ప్రజలందరికీ కరెంట్ సరఫరా చేయడానికి 9211కోట్లు కావాలని; తమకు బిల్లుల రూపేణా కేవలం 5437 కోట్లు మాత్రమే వస్తున్నదని; మొత్తం 3774 కోట్ల నష్టంలో ప్రభుత్వం 2100 కోట్లు సబ్సిడీగా ఇస్తుందని; తతిమా లోటులో 808 కోట్లు ధరల పెంపకం ద్వారా, 866 కోట్లు తమ అంతర్గత సామర్థ్యం పెంపకం ద్వారా భర్తీ చేస్తామని అప్పట్లో విద్యుత్ సంస్థ ప్రకటించింది.

ఈ లెక్కలు నిజమే అయితే ఇప్పుడు మళ్లీ రేట్లను సవరించవలసిన అవసరమే లేదు. కాని అదే విద్యుత్ సంస్థ ఇప్పుడు మళ్లీ అదే 3500 కోట్ల నష్టం వస్తున్నదని లెక్క తేల్చింది. పెంచిన ధరలు, తమ నష్టం భర్తీకి ఎంత మాత్రం ఉపయోగపడలేదని తేల్చారువారు. దానితో మరొకసారి 15 శాతం ధరలు పెంచక తప్పదని రెగ్యులేటరీ కమిషన్ స్పష్టం చేసింది.

ఏమిటి మోసం? ఏమిటి దుర్మార్గం? విద్యుత్ సంస్థలో ఏమి జరుగుతున్నది? నిజంగానే వారికి అంతంత నష్టాలు వస్తున్నాయా? లేక ఇతరత్రా కారణాలతో దొంగ లెక్కలు చూపిస్తున్నారా? లాభనష్టాల లెక్కకు వీరు అనుసరిస్తున్న పద్ధతి ఏమిటి? ట్రాన్స్ మిషన్ నష్టాలు ఎంత? విద్యుత్ దొంగతనం ఎంత మేర జరుగుతున్నది? వ్యవసాయ రంగానికి వీరు నిజంగా ఇస్తున్న కరెంట్ ఎంత?... ఇటువంటి ప్రశ్నలు వేటికీ ఇటు ప్రభుత్వం, అటు విద్యుత్ సంస్థ సక్రమమైన సమాధానాలు ఇవ్వడం లేదు.

1994లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చేటప్పటికి విద్యుత్ సంస్థకు 80కోట్ల రూపాయల లాభం వస్తుండేది. చంద్రబాబు వచ్చీరాగానే సంస్కరణలు ప్రారంభించారు. అప్పటి నుంచి లాభాలు కాస్తా నష్టాలుగా మారి పోయాయి. ఏడాదికేడాదికి అవి పెరుగుతూ పోతూనే వున్నాయి. వందల నుంచి వేల కోట్లలోకి వెళ్లిపోతున్నాయి. ఈ ఆరేళ్లలో కరెంట్ ఛార్జీలు 4రెట్లు పెంచారు. ధరలు [illegible] రెట్ల నష్టం ఇంకా పెరుగుతున్నది.

ఈ తీరు చూస్తే - పాలు తాగేవాడికి అర్థమయ్యే విషయం ఏమిటంటే - నష్టాలు రావడానికి కారణం లెక్కలేకపోవడం. లేదా ఖర్చులు కోసం ఎంత మాత్రం కాదు. ఇతరత్రా పద్ధతులలో నిధులు తరలి పోవడం వల్లే విద్యుత్ సంస్థ ఖజానా ఎప్పటికప్పుడు ఖాళీ అయిపోతున్నది! అందులో ఎంత మాత్రం సందేహం లేదు. తరలిన నిధులు ఎవరి జేబులు నింపుతున్నాయన్నది చంద్రబాబుకు బాగా తెలియాలి. కాని ఆయన ఆ సమాధానమే చెప్పడం లేదు.

దానికి కారణం - సంస్కరణల అమలు వల్ల రాష్ట్రానికి ఎంత జరిగిన, జరుగుతున్న, జరగనున్న మేలు ఏమిటన్న విషయంలో చంద్రబాబు నుంచి సమాధానం లేదు చంద్రబాబు సంస్కరణలు ప్రవేశ... నుంచే విద్యుత్ సంస్థ న... రావడం గమనిస్తే - ఈ... సమాధానం చెప్పవల... లేదు.

ఏది ఏమైనా మ... ఛార్జీల పెంపకం వ... తేలిపోయింది. కొత్త రే... నుంచి అమలులోకి... చెల్లించవలసి ప్రజల... అన్నది వేరే విషయ... ప్రభుత్వం మరో నాల... లో వుండడం ఖాయం... నాలుగేళ్లలో ఇలా ధర... పోవడానికి నిర్ణయిం... పకాలు ఎంత జరిగి... సూచనలు కప్పిండడం... వేయడం తప్ప... గత్యంతరం ఏది లేదు... అనుభవించక తప్పదు...



జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తున్న పిసిసి అధ్యక్షుడు ... కూర్చున్నవారిలో శ్రీధరరెడ్డి, రామసుబ్బారెడ్డి, పెంచలయ్య, ...

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 0861-327354, Offset Printing at Zaminryot Press, Nellore